VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ :శనివారం 26.09.2026

సంపుటి : 09 సంచిక : 105, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 26:

కేరళలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి

ప్రతిష్ఠాత్మక అవార్డు

- రైతులు, బీసీలు, సామాన్యుల సంక్షేమానికి గుర్తింపుగా అభిర్ణించిన రేవంత్
- దేశ రాజకీయాల్లో మార్పు కేరళ నుంచే షురూ అవుతుందన్న సీఎం
- ఆ మార్పే దేశమంతా తుపానుగా మారాలని పిలుపు... రాహుల్ గాంధీ నాయకత్వంపై విశ్వాసం
- ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది: సీఎం రేవంత్ రెడ్డి
- సంఘ్ పరివార్ దేశాన్ని విభజిస్తోంది... గాంధీ పరివార్ భారత ఐక్యతకు కృషి అంటూ వ్యాఖ్యలు

నిలంబూర్ వెలుతురు సెప్టెంబర్ 25:

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి కేరళలో ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్ అవార్డు' లభించింది. కేరళలోని నిలంబూరులో శుక్రవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఆ పురస్కారాన్ని రేవంత్ స్వీకరించారు. కాంగ్రెస్ అగ్రనేత, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్... సీఎం రేవంత్‌రెడ్డికి అవార్డును ప్రదానం చేశారు. కేరళ దిగ్గజ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి దివంగత ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకార్థం ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. ఈ అవార్డు కింద రూ.లక్ష నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేశారు. రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర సామాజిక వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమాలు, సీఎం రేవంత్ రెడ్డి దూర దృష్టితో కూడిన నాయకత్వాన్ని గుర్తిస్తూ సీఎం రేవంత్ రెడ్డిని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ తెలిపారు.

▶ మిగతా2లో

హ్యామ్ రహదారుల నిర్మాణానికి ముహూర్తం ఫిక్స్

- అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రహదారుల పనులు ప్రారంభించాలి
- కాంట్రాక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సీతక్క
- గ్రామీణ తెలంగాణకు శాశ్వత మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం
- హ్యామ్ విధానంలో 18,472 కి.మీ మేర గ్రామీణ రహదారుల అభివృద్ధి
- తొలి విడతలో 7,448 కి.మీ రహదారుల అభివృద్ధి – ₹6 వేల కోట్లకు పైగా వ్యయం
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 1,366 కి.మీ మేర 445 రహదారుల అభివృద్ధి

- అక్టోబర్ 25న పనులు ప్రారంభించాల్సిందే – కాంట్రాక్టర్లకు మంత్రి సీతక్క దిశానిర్దేశం

హనుమకొండ వెలుతురు సెప్టెంబర్ 25:

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, రాహుల్ గాంధీ తీరు 'దొంగే దొంగ అన్నట్లుంది'

- కాంగ్రెస్ అక్రమాలను దేశ ప్రజలు గమనిస్తున్నారు: రాజ్యసభ సభ్యులు, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు డా. కె. లక్ష్మణ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25 :

కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరియు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ – SIR) ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న రాద్ధాంతం చూస్తుంటే 'దొంగే దొంగ అన్నట్లుగా' ఉందని బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ తీవ్రంగా విమర్శించారు.

తెలంగాణ ఉద్యోగులపై వివక్ష చూపితే సహించేది లేదు

- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
- ఐటీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు అండగా ఉంటాం

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 25:

ఐటీ కంపెనీల్లో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగులపై వివక్ష చూపడం, అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగించడం సరికాదని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు అండగా ఉంటామని, తెలంగాణ ఉద్యోగులకు అన్యాయం జరిగితే వారి తరపున పోరాడతామని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- నేడే గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద మాజీ ప్రధాని కాంస్య విగ్రహావిష్కరణ
- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజుకు కీలక బాధ్యతలు

- కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల రాష్ట్ర స్థాయి నిర్వహణ కమిటీలో ముఖ్య సలహా దారుగా నియామకం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

నైపుణ్య తెలంగాణకు జాతీయ గుర్తింపు

- PM-SETU అమలులో అగ్రస్థానం.. అప్రెంటిస్‌షిప్‌లోనూ ముందంజ
- పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ.. అంతర్జాతీయ ఉపాధే లక్ష్యం

న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 25:

యువతకు అత్యుత్తమ నైపుణ్య శిక్షణ అందించి, వారికి దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి దూరదృష్టికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. శక్తి, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి నిరంతర పర్యవేక్షణ, ప్రణాళికాబద్ధమైన చర్యలతో నైపుణ్యాభివృద్ధి రంగంలో జాతీయ స్థాయిలోతెలంగాణకు ప్రత్యేక గుర్తింపు దక్కింది.

కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికతతో పర్యాటక రంగానికి కొత్త రూపు

- నేడే శిల్పారామంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 వేడుకలు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25:

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వికాసం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

పట్టణంలోని ఆర్పీ రోడ్‌లో ఉన్న బాపూజీ వాచనాలయంలో విద్యార్థులకు కాంగ్రెస్ నేత రత్నాకర్ ఆధ్వర్యంలో కుర్చీలను పంపిణీ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్‌కు పుస్తక పఠనం ఎంతో అవసరమని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన లైబ్రరీలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఆదిలాబాద్‌లో శిశువులు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

- వైద్య సేవలు, సదుపాయాలపై క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశం
- ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబరు 25:

ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం.. సామాజిక న్యాయం

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే పాయల్ శంకర్

- సేవా సంకల్పం అభియాన్ లో భాగంగా సేవ అంగన్ మిలన్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా కైలాస్‌నగర్‌లో అంగన్‌వాడీ సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ పాల్గొని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలను సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషణ, సంక్షేమం కోసం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు.

ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో అంగన్‌వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకల్లో భాగంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బందిని సన్మానించడం సంతోషకరమని ఎమ్మెల్యే అన్నారు.

▶ మిగతా2లో

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు
- తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు : టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

కేరళలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ప్రతిష్ఠాత్మక అవార్డు

నిలంబూర్ వెలుతురు సెప్టెంబర్ 25:
. ప్రజాస్వామ్య విలువల పట్ల రేవంత్‌రెడ్డి చూపుతున్న నిబద్ధతను కూడా అవార్డు ఎంపిక కమిటీ ప్రశంసించినట్లు వెల్లడించారు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా, కేరళలోని నాలుగు వేర్వేరు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేసిన ఆర్యదాన్ ముహమ్మద్ ప్రజాసేవ, లౌకిక విలువలు, సామాన్యుల సంక్షేమం పట్ల నిబద్ధతతో పనిచేసిన నాయకుడిగా కేరళలో గుర్తింపు పొందారు. ఆయన నాలుగో వర్ధంతి సందర్భంగా ఈ అవార్డు ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా, ఈ కార్యక్రమంలో కే.సీ. వేణుగోపాల్ ఆర్యదాన్ ముహమ్మద్ స్మారకో పన్యాసం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఆర్యదాన్ ముహమ్మద్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఐదు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌కు సేవలందించిన ఆయన కేరళ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేశారు. నీలాంబూర్‌తో పాటు కేరళలో కాంగ్రెస్ పార్టీకి ఆయన ఒక బలమైన శక్తిగా నిలిచారని అన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ పేరుతో ఏర్పాటు చేసిన అవార్డును అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. కేరళ వెలుపల నుంచి ఈ పురస్కారానికి ఎంపికైన తొలి వ్యక్తిగా నిలవడం మరింత ప్రత్యేకమని చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తగా, రాహుల్ గాంధీ నాయకత్వంలోని బృందంలో ఒక కార్యకర్తగా తాను ఈ అవార్డును స్వీకరిస్తున్నానని చెప్పారు. కేరళకు రావడం తనకు ఎప్పుడూ సంతోషంగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన భారత్ జోడో యాత్ర సమయంలోనూ, కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలోనూ ఇక్కడికి వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిసారీ కేరళ ప్రజలు తనకు ఆత్మీయ స్వాగతం పలికారని చెప్పారు. లౌకికవాదానికి అండగా నిలుస్తూ కాంగ్రెస్, ఆ పార్టీ నాయకులకు మద్దతు ఇస్తున్న కేరళ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

' కేరళ రాజకీయ గాలి... యావత్ దేశాన్నే ప్రభావితం చేస్తుంది'

దేశవ్యాప్తంగా సంఘ్ పరివార్ సారథ్యంలోని బీజేపీప్రభుత్వం భారతాన్ని మతం పేరిట విభజిస్తోందపి... గాంధీ పరివార్ మాత్రం భారత ఐక్యతకు కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. భారత ఆత్మ(ఐడియా ఆఫ్ ఇండియా)కు రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక కేరళ రాజకీయాలకు దేశ రాజకీయాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. వాతావరణ నిపుణులు రుతుపవనాల కోసం కేరళ వైపు ఎలా చూస్తారో... దేశ రాజకీయాలను అర్థం చేసుకునే విషయంలోనూ కేరళను ఒక సంకేతంగా చూడవచ్చని అన్నారు. కేరళలో చోటుచేసుకున్న పలు రాజకీయ పరిణామాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. 1991లో కేరళలో కరుణాకరన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పీవీ నరసింహా రావు ప్రధానమంత్రి అయ్యారని, 1996లో కేరళలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ అధికారాన్ని కోల్పోయిందని గుర్తు చేశారు. 2001లో ఏకే ఆంటోనీ ముఖ్యమంత్రి కాగా, 2004లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. 2026లో కేరళలో కాంగ్రెస్ మళ్లీ విజయం సాధించడంతో కొత్త రాజకీయ గాలి మొదలైందని రేవంత్ రెడ్డి అన్నారు. "కేరళ నుంచి మొదలైన ఈ గాలి దేశమంతా తుపానుగా మారాలి" అని పిలుపునిచ్చారు.

స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం కోసం పోరాటం

ఆర్యదాన్ ముహమ్మద్ తన జీవితాంతం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పని చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం దేశంలో మతతత్వ శక్తుల నుంచి ప్రమాదం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీపై తీవ్ర రాజకీయ విమర్శలు చేశారు. స్వేచ్ఛ, లౌకికవాదం, రాజ్యాంగ విలువలను కాపాడటమే ఆర్యదాన్ ముహమ్మద్‌కు నిజమైన నివాళి అని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, ఓటు హక్కును పరిరక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

'ఓటు హక్కును కాపాడాలి'

దేశంలో ఓట్ల దొంగతనం, పార్టీల దొంగతనం, ఎన్నికల గుర్తుల దొంగతనం, నిధుల దొంగతనం జరుగుతున్నాయంటూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్రంలోని అధికార బీజేపీ ప్రభుత్వాన్ని పరోక్షంగా ఆరోపించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రజాస్వామ్యానికి పునాదిగా ఉన్న ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేరళను దేశ రాజకీయాలకు 'బెల్‌వెదర్'(మార్పుకు ఒక సూచి) రాష్ట్రంగా అభివర్ణిస్తూ.. ఇక్కడ మొదలైన కాంగ్రెస్ గాలి దేశంలోని ప్రతి రాష్ట్రానికీ విస్తరించాలని ఆకాంక్షించారు. "కేరళ నుంచి మొదలైన కాంగ్రెస్ గాలిని దేశవ్యాప్తంగా తుపానుగా మార్చాలి" అని పిలుపునిచ్చారు.

'రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి, అదే నా లక్ష్యం' సీఎం రేవంత్

ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేశారని రేవంత్‌రెడ్డి అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు అధికారాన్ని, పదవులను త్యజించారని చెప్పారు. ఇప్పుడు చరిత్ర పిలుస్తోందని, రాహుల్‌గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కేరళ నుంచి పార్లమెంట్‌కు ఎన్నిక కావడం తనకు ఈ రాష్ట్రంతో మరింత అనుబంధాన్ని కల్పించిందని చెప్పారు. తనకు వ్యక్తిగత రాజకీయ ఆశలు లేవని, 2006లో క్షేత్రస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని వివరించారు. గత రెండు దశాబ్దాల్లో జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వంటి వివిధ పదవులను చూశానని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. "ఇక నా ముందున్న ఏకైక లక్ష్యం రాహుల్‌గాంధీని భారత ప్రధానమంత్రిగా చూడటం" అని స్పష్టం చేశారు. కేరళలో మొదలైన రాజకీయ మార్పు గాలిని దేశంలోని ప్రతి ఇంటికి, ప్రతి వీధికి, ప్రతి గ్రామా నికి, ప్రతి నగరానికి, ప్రతి రాష్ట్రానికి తీసుకెళ్లాలని రేవం త్‌రెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా మార్పు వీస్తున్నా యని, రాహుల్ గాంధీ ఆశాభావ సందేశం ప్రజ ల్లోకి వెళ్తోందని అన్నారు. మతతత్వ శక్తుల నుంచి దేశాన్ని కా పాడే రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

రేవంత్ వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ

కేరళలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. రాహుల్ గాంధీ నాయకత్వం, రాజ్యాంగ పరిరక్షణ, లౌకికవాదం, ఓటు హక్కు వంటి అంశాలను కేంద్రంగా చేసుకుని ప్రతిపక్ష రాజకీయాన్ని బలోపేతం చేయాలన్న కాంగ్రెస్ ప్రయత్నాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి కూడా కీలకంగా స్వరం వినిపిస్తున్నారు. ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డి జాతీయ రాజకీయ అంశాలపై వరుసగా స్పందిస్తున్నారు. యువతకు రాజకీయాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన జూలైలో డిమాండ్ చేశారు. అలాగే సెప్టెంబర్‌లో కేంద్ర రాజకీయాలపై కాంగ్రెస్, వామపక్షాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో... సంక్షేమం, సామాజిక న్యాయం, రైతులు, బీసీలు, ప్రజా సంక్షేమం అంశాలను తన పాలనా రాజకీయానికి ప్రధానంగా చూపుతోంది. అదే సమయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు హామీల అమలుపై విమర్శలు చేస్తోంది. దీంతో రాష్ట్ర రాజకీయ పోరాటం కొనసాగుతున్న వేళ... కేరళలో రేవంత్‌రెడ్డికి లభించిన ఈ అవార్డు ఆయన జాతీయ స్థాయి రాజకీయ ప్రొఫైల్‌కు మరో ప్రస్తావనగా మారింది.

కేరళ వేదికగా తెలంగాణ పాలనకు గుర్తింపు

ఆర్యదాన్ ముహమ్మద్ పేరుతో ఏర్పాటు చేసిన పురస్కారం కేరళ వెలుపల నుంచి ఎంపికైన రేవంత్‌రెడ్డికి దక్కడం రెండు రాష్ట్రాల రాజకీయ సంబంధాల దృష్ట్యా ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా రైతులు, వెనుకబడిన వర్గాలు, ఇతర సామాజిక వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను అవార్డు ఎంపికకు కారణాలుగా ఫౌండేషన్ పేర్కొనడం గమనార్హం. ఒక వైపు తెలంగాణలో పాలనపై ప్రతిపక్షాల దుష్ప్రచారం, మరోవైపు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు వస్తున్న ప్రశంసలు కొనసాగుతున్న సమయంలో ఈ అవార్డు రావడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

అంగన్‌వాడీ సిబ్బంది సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:
అంగన్‌వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హామీ ఇచ్చారు. అవసరమైతే రాష్ట్రస్థాయి అధికారులతో పాటు అసెంబ్లీ దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు. బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సుమన్ నవిత అనిత కావేరి చంద్రకళ బిజెపి నాయకులు ఆదినాథ్ రాకేష్ పవన్ హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

- **చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు - బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 26:

తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు వీరనారి, బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన నివాళులు అర్పించారు. అణచివేత, దోపిడీ, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చేసిన పోరాటం తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని మంత్రి అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి పోరాడిన మహనీయురాలు ఐలమ్మ అని కొనియాడారు. సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఐలమ్మ సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. భూమి, భుక్తి కోసం , జీవన హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం అణగారిన వర్గాల్లో హక్కుల పట్ల చైతన్యాన్ని పెంచిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పాలన ప్రభుత్వం బీసీలు, వెనుకబడిన వర్గాలు, పేదలు, మహిళల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు, గురుకులాలు, హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు బీసీ మహిళలు, యువతకు ఆర్థికంగా అండగా నిలిచే కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం, న్యాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.వీరనారి చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజుకు కీలక బాధ్యతలు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఈ నెల 27న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. ఈ మేరకు రాష్ట్ర స్థాయి నిర్వహణ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్‌ను నియమించగా, రాష్ట్ర ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజును ముఖ్య సలహాదారుగా నియమించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర స్థాయి కమిటీ పర్యవేక్షించనుంది.

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్, రాహుల్ గాంధీ తీరు 'దొంగే దొంగ అన్నట్లుంది'

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25 :
కాంగ్రెస్ పార్టీ చరిత్ర మొత్తం రాజ్యాంగ సంస్థలను పావులుగా వాడుకున్న ఉదంతాలతోనే నిండి ఉందని, అలాంటి పార్టీ నేడు రాజ్యాంగ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను తప్పుబట్టడం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు.గతంలో ఎమర్జెన్సీ సమయంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు సెక్రటరీగా వ్యవహరించిన నవీన్ చావ్లా శైలిని, ఆ సమయంలో ఢిల్లీలో జరిగిన అకృత్యాలు, దౌర్జన్యాలు, బలవంతపు కుటుంబ నియంత్రణ అమలులో ఆయన పాత్రను సాక్షాత్తూ 'షా కమిషన్' చాలా స్పష్టంగా తప్పుబట్టిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు విస్మరిస్తున్నారని డా. లక్ష్మణ్ గుర్తుచేశారు. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొ న్న అటువంటి నవీన్ చావ్లాను తదనంతర కాలంలో ఇందిరా గాంధీ హయాంలో ఎన్నికల కమిషన ర్‌గా నియమించి పక్షపాతంగా వ్యవహరించారని, అప్పటి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఎన్. గోపాలస్వామి గారు సైతం ఆయనపై 12 అభియోగాలు మోపి తప్పుబట్టిన చరిత్ర దేశానికి తెలుసన్నారు. తమ పాలనలో ఎన్నికల సంఘాన్ని రాజకీయ అవసరాల కోసం దుర్వినియోగం చేసిన చరిత్ర ఉన్న కాంగ్రెస్‌కు నేడు స్వతంత్ర సంస్థలపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన స్పష్టం చేశారు.రాహుల్ గాంధీకి రాజ్యాంగబద్ధమైన ఎన్నికల సంఘంపై గానీ, న్యాయస్థానా లు, న్యాయమూర్తులపై గానీ ఏమాత్రం గౌరవం లేదని, తమకు ప్రతికూలంగా వస్తే చాలు రాజ్యాంగ సంస్థలను కించపరిచేలా మాట్లాడటం ఆయనకు పరిపాటిగా మారిం దని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేను చేర్చుకొని, తమ పార్టీ సింబల్‌పై ఎంపీగా పోటీ చేయించిన అనైతిక చరిత్ర కాంగ్రెస్‌దని, చివరికి సుప్రీం కోర్టు మొట్టికాయలు వేసి అనర్హత వేటు వేస్తే తప్ప తప్పును సరిదిద్దుకోలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. స్పీకర్‌తో సహా వ్యవస్థలను తప్పుదోవ పట్టించేలా కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరును, రాష్ట్రంలో ఇతర పార్టీల ప్రజాప్రతినిధులను అడ్డగోలుగా లాక్కుంటున్న వైనాన్ని ప్రజలు స్పష్టం గా గమనిస్తున్నారని తెలిపారు. ఒకవైపు ఇలాంటి దిగజారు డు రాజకీయాలు చేస్తూ, మరోవైపు రాహుల్ గాంధీ రాజ్యాంగం గురించి, విలువల గురించి నీతులు చెబుతుంటే యువత, ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

వరు సగా మూడుసార్లు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల ఆశీస్సు లతో అధికారంలోకి వచ్చిన భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ని, కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా గారిని పట్టుకొని రాహుల్ గాంధీ 'దేశద్రోహు లు' అని బాధ్యతారాహిత్యంగా వ్యాఖ్యానించడం ఆయన మానసిక నిరాశకు నిదర్శనమన్నారు.

వరుస పరాజయాల భయం తో, అధికారం దక్కలేదన్న తీవ్ర ఆక్రోశంతోనే రాహుల్ గాంధీ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. భారత ప్రజాస్వామ్య ప్రక్రియ ను, వ్యవస్థలను ఎంతగా అపహాస్యం చేయాలని చూసినా దేశ ప్రజలు సహించబోరని, సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ అహంకారానికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెబుతారని డా. కె. లక్ష్మణ్ హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యోగులపై వివక్ష చూపితే సహించేది లేదు : మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 25:
హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా ఐటీ అండ్ ఐటీఈఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఐటీ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, తెలంగాణలో సుమారు 10 లక్షల మంది ఈ రంగంలో ఉపాధి పొందుతున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో ఐటీ రంగంలో ఉద్యోగావకాశాలు పరిమితంగా ఉండేవని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రోత్సాహంతో ఐటీ రంగం విస్తరించిందని పేర్కొన్నారు. పారిశ్రామిక విధానాల ద్వారా ఐటీ సంస్థలను రాష్ట్రానికి ఆకర్షించడంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు ఏర్పడ్డాయని అన్నారు.కొన్ని ఐటీ సంస్థలు తెలంగాణకు చెందిన ఉద్యోగుల పట్ల వివక్ష చూపుతూ అనైతికంగా తొలగింపులకు పాల్పడుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల 20 వేల మంది ఉద్యోగులను తొలగించగా, వారిలో సుమారు 15 వేల మంది తెలంగాణకు చెందినవారేనని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని తొలగింపులకు పాల్పడితే తీవ్రంగా స్పందిస్తామని, ఉద్యోగులకు అన్యాయం జరిగితే వారి తరఫున పోరాడతామని అన్నారు.ఐటీ సంస్థలు మహిళా ఉద్యోగులకు తగిన భద్రత కల్పించాలని, మహిళలపై వేధింపులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐటీ రంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కులు, ఉద్యోగ భద్రత, కార్యాలయాల్లో సమానత్వం కోసం ఐటీ ఉద్యోగులకు అండగా ఉంటామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఐటీ అండ్ ఐటీఈఎస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సౌభిక్ భట్టాచార్య, పి.వి. హరీష్, ఒరాకిల్ మాజీ ఉద్యోగి మెరుగు శ్రీధర్, ఆశా అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం.. సామాజిక న్యాయం

- **ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:
సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని సీఎం పేర్కొన్నారు. ఆమె 131వ జయంతి సందర్భంగా ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం బీసీలు, పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. దాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారని సీఎం గుర్తుచేశారు. సమ్మక్క–సారలమ్మ, చాకలి ఐలమ్మ వంటి వీర మహిళల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని తెలిపారు. కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టి ఆమె సేవలను స్మరించుకున్నామని సీఎం చెప్పారు. ఐలమ్మతో పాటు తెలంగాణ వీర మహిళలు చూపిన ధైర్యం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ఆదర్శమని అన్నారు. బీసీ విద్యార్థులకు మెరుగైన విద్య, గురుకులాలు, హాస్టళ్లలో మెరుగైన వసతులు కల్పించడంతో పాటు యువత, మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు, గౌరవం, న్యాయం అందించడమే చాకలి ఐలమ్మకు అందించే నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

దేశ రక్షణలో బీఎస్ఎఫ్ దే అగ్రభాగం

- నక్సలైట్లు, దేశ వ్యతిరేకశక్తుల పీచమణ చడంతో కీలక పాత్ర
- జవాన్లకు మౌలిక సౌకర్యాలు కల్పన మోదీ ప్రభుత్వ సంకల్పం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెల్లడి
- చెన్నై బీఎస్ఎఫ్ హెడ్ క్వార్టర్స్ లో నూతన భవనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి

చెన్నై వెలుతురు సెప్టెంబర్ 25:

దేశ రక్షణలో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) అగ్రభాగాన నిలుస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తుల పీచమణచడంలో బీఎస్ఎఫ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బీఎస్ఎఫ్ సిబ్బంది రక్షణ కవచంలా నిలవ డంవల్లే మల్కాన్‌గిరి ప్రాంతం శాంతి, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనక్నారు.ఈరోజు చైన్నైలోని బీఎస్ఎఫ్ సెక్టార్ హెడ్‌క్వార్టర్స్ లో నూతనంగా నిర్మించిన పరిపాలనా, నివాస సౌకర్యాల భవనాలను ప్రారంభించారు. రూ.11.07 కోట్లతో నిర్మించిన అడ్మిని స్ట్రేటివ్ బ్లాక్ (Adm Block)ను, రూ. 4.74 కోట్ల వ్యయంతో నిర్మించిన గెటిజెట్ ఆఫీసనర్స్ భవనాన్ని. రూ.9.86 కోట్ల వ్యయంతో నిర్మించిన సిబ్బంది బ్యారక్‌ను, రూ.5.30 కోట్ల వ్యయంతో నిర్మించిన సబార్డినేట్ అధికారుల భవనాన్ని ప్రారంభించారు. బీఎస్ఎఫ్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎస్ఎఫ్ అదనపు డైరెక్టర్ జనరల్ (ADG), సెవాంగ్ నాంగ్యాల్, ప్రత్యేక డైరెక్టర్ జనరల్(CPWD) ఇంజనీర్ వివేక్ నంద్ వివేక్, చీఫ్ ఇంజనీర్ (దక్షిణ ప్రాంతం), CPWD, చెన్నై ఎ. శ్రీనివాస రావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఫ్రంటియర్ హెడ్‌క్వార్టర్స్,(ఒడిశా) సి.హెచ్. సేతురామ్,

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్, సెక్టర్ హెడ్‌క్వార్టర్స్, (చెన్నై) విజయ్ సిన్హా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (CPWD చెన్నై) జి.ఎస్. రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జవాన్లను ఉద్దేశంచి కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యంశాలు... ఈ రోజు చెన్నైలోని BSF హెడ్ క్వార్టర్స్ లో పరిపాలనా భవనం, అధికారులు నివాసాలు, కింది స్థాయి అధికారుల నివాసాలు, వీర జవాన్ల కోసం నిర్మించిన నూతన నివాస సముదాయాలను ప్రారంభించిడం సంతోషంగా ఉంది. 2014లో బీఎస్ఎఫ్ చెన్నై–మల్కాన్‌గిరి సెక్టర్ ఏర్పడి నప్పటి నుంచి నక్సలైట్లు, దేశ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా మన రక్షణ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగంగా పనిచేస్తోంది. ఈ సెక్టర్ సిబ్బంది చూపిస్తున్న ధైర్యం, అప్రమత్తత మరియు అంకితభావం BSF నినాదమైన "జీవితాంతం కర్తవ్యం" అనే మాటలకు నిజమైన అర్థాన్ని చూపిస్తున్నాయి. ఈ రోజు మల్కాన్‌గిరి శాంతి, అభివృద్ధికి కొత్త యుగంలోకి అడుగుపెట్టింది. మౌలిక సదుపాయాల రంగంలో కూడా అక్కడ నిరంతర అభివృద్ధి జరుగుతోంది. ఇది మీలాంటి వీర జవాన్లు ఒక అభేద్యమైన రక్షణ గోడలా నిలబడి దేశాన్ని కాపాడటం వల్లే సాధ్యమైంది. దేశానికి రక్షణ కల్పించడంలో బీఎస్ఎఫ్ అగ్రభాగాన నిలిచింది. దేశ సరిహద్దులను రాత్రింబవళ్లు కాపాడేందుకు BSF సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు. దేశాన్ని కాపాడే మన జవాన్లు కూడా సురక్షితంగా ఉండేందుకు వారికి అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పం. ఈరోజు ప్రారంభించిన ఈ ఆధునిక బ్యారక్ కేవలం ఒక భవనం మాత్రమే కాదు. ప్రతికూల పరిస్థితుల్లో, మైనస్ ఉష్ణోగ్రతల్లో, ఎన్నో సవాళ్ల మధ్య కూడా దేశ సరిహద్దులను కాపాడుతున్న వీర సిబ్బంది, జవాన్ల పట్ల మన గౌరవానికి ఇది ఒక ప్రతీక. ఈ కొత్త ప్రాంగణంలో జవాన్లకు విశ్రాంతి, పరిశుభ్రత, రోజువారీ అవసరాలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించాం. డ్యూటీ పూర్తయిన తర్వాత మన జవాన్లకు మానసికంగా, శారీరకంగా విశ్రాంతి తీసుకుని మళ్లీ ఉత్సాహంగా, అంకితభావంతో మరియు ఉన్నతమైన మనోధైర్యంతో విధులు నిర్వహించేలా మంచి వాతావ రణాన్ని కల్పించడం మన లక్ష్యం. దక్షిణ భారతదేశంలో విధులు నిర్వహిస్తున్న BSF సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, పిల్లలు, భవిష్యత్తులో చెన్నై సెక్టర్ ద్వారా వివిధ సంక్షేమ సౌకర్యాలు, పరిపాలనా సహాయం, వైద్య సేవలు మరియు విద్యా సౌకర్యాలను పొందగలరు. అందరం కలిసి బలమైన, సురక్షితమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొంపెల్లి వెంకట్ గౌడ్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 25:

తెలంగాణ చరిత్ర, సామాజిక అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేసి, తన రచనలద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన రచయిత, చారిత్రక పరిశోధకుడు, సామాజికవేత్త కొంపెల్లి వెంకట్ గౌడ్ సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీల రాజకీయ, సామాజిక చైతన్యం కోసం సాహిత్య రంగంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా కొంపెల్లి వెంకట్ గౌడ్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం అవార్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కొంపెల్లి వెంకట్ గౌడ్ మిత్రబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయన ప్రథమ వర్ధంతి సంస్మరణ సభకు వి. శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను అక్షరబద్ధం చేసి, భవిష్యత్ తరాలకు అందించడంలో కొంపెల్లి వెంకట్ గౌడ్ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ భావజాలాన్ని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనుసరించాల్సిన రాజకీయ ఆలోచనా విధానాన్ని తన రచనల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు.తెలంగాణ ఉద్యమం, చరిత్ర, సామాజిక అంశాలపై వెంకట్ గౌడ్ చేసిన పరిశోధనాత్మక రచనలు సమాజానికి విలువైన సాహిత్య సంపదగా నిలిచాయని అన్నారు. ముఖ్యంగా బీసీ వర్గాల్లో రాజకీయ, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఆయన చూపిన మార్గంలో తెలంగాణ యువత ముందుకు సాగుతూ సామాజిక సమానత్వం, సాధికారత, ఆత్మగౌరవం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

పరిశోధనాత్మక రచనలకు గుర్తింపు

ఈ సందర్భంగా పలువురు వక్తలు కొంపెల్లి వెంకట్ గౌడ్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ చరిత్ర, సామాజిక అంశాలపై ఆయన రచనలు లోతైన అధ్యయనం, పరిశోధనతో కూడి ఉండేవని పేర్కొన్నారు. ప్రతి గ్రంథంలో వాస్తవ సంఘటనలకు ప్రాధాన్యం ఇస్తూ, పాఠకుల్లో ఆలోచనలను రేకెత్తించే విధంగా రచనలు చేసేవారని కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని తన రచనల్లో ప్రతిబింబించడంతో పాటు, బీసీ వర్గాల్లో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు వెంకట్ గౌడ్ చేసిన ప్రయత్నాలు తెలంగాణ సామాజిక చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కల్పించాయని వక్తలు పేర్కొన్నారు. ఈ సంస్మరణ సభలో మధు సత్యం గౌడ్, రామారావు గౌడ్, అంబటి సురేంద్రరాజ్, పామర్తి శంకర్ గౌడ్, ధూమాటి వెంకటేష్ ప్రజాపతి, అంబాలా నారాయణ గౌడ్, మునాసు వెంకట్, అంబటి వెంకన్న, సినీ హీరో రోషం బాలు, రాంపల్లి మహాలక్ష్మి , శ్రీధర్ మద్ది, కుడుముల ఏడుకొండలు, గోపా అధ్యక్షుడు బండి సాయన్న, అయిలి వెంకన్న గౌడ్, విష్ణు కిషోర్, ఏలికట్టె విజయ్ కుమార్ గౌడ్, బత్తిని వినయ్ కుమార్ గౌడ్, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, నరేష్ గౌడ్, వెంకట్ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నైపుణ్య తెలంగాణకు జాతీయ గుర్తింపు

న్యూఢిల్లీ, వెలుతురు సెప్టెంబర్ 25:

PM–SETU అమలులో తెలంగాణ అత్యుత్తమ పనితీరు కన బరిచిన రాష్ట్రంగా నిలిచింది. అలాగే అప్రెంటిస్‌షిప్, ఆన్–ది–జాబ్ శిక్షణ, MSMEల ద్వారా ఉపాధి అవకాశాలు, ప్లేస్‌మెం ట్లలోనూ రాష్ట్రం అగ్రస్థానాల్లో ఉన్నట్లు న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ స్టేట్స్/యూటీస్ స్కిల్ సెక్రటరీస్ ఫర్ PRAGATI రివ్యూలో వెల్లడైంది.పీఎం–సేతు కింద తెలంగాణలో ఎంపికైన ప్రాంతీయ పారిశ్రామిక క్లస్టర్లలో ఆమోదం పొందిన నాలుగు యాంకర్ ఇండస్ట్రీ పార్ట్‌నర్స్ (AIPs) కోసం ప్రత్యేక ప్రయోజన సంస్థలు (SPVs) ఏర్పాటు చేసి, వాటి కార్యకలాపాలను ప్రారంభించడం ద్వారా రాష్ట్రానికి గుర్తింపు లభించింది. పరిశ్రమల భాగస్వామ్యంతో ఐటీఐల్లో శిక్షణను ఆధునిక పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, శిక్షణ పొందిన యువతకు అప్రెంటిస్‌షిప్, ఆన్–ది–జాబ్ ట్రైనింగ్, ఉపాధి అవకాశాలను అనుసంధానించడం PM–SETUలో ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. మేడ్చల్ క్లస్టర్‌కు M/s ZEN Technologies Limited, ఓల్డ్ సిటీ క్లస్టర్‌కు M/s Apollo MedSkills Limited, పటాన్‌చెరు క్లస్టర్‌కు M/s Sri Siddharth Infratech & Services (India) Pvt. Ltd. (SSISPL), సంగారెడ్డి క్లస్టర్‌కు M/s Neuland Foundation యాంకర్ ఇండస్ట్రీ పార్ట్‌నర్స్‌గా ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం కేవలం శిక్షణ ఇవ్వడం కాకుండా పరిశ్రమలకు అవస రమైన నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయడం, వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించడం. ఐటీఐల ఆధునీకరణ, పరిశ్రమల భాగస్వామ్యం, అప్రెంటిస్‌షిప్, ఆన్–ది–జాబ్ శిక్షణ, ప్లేస్‌మెంట్ అనుసంధానం ద్వారా ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.అప్రెంటిస్‌షిప్ ఆధారిత ఉపాధిలో తెలంగాణ 92 శాతానికి పైగా ప్లేస్‌మెంట్ రేషియోను నమోదు చేసినట్లు సమీక్షలో వెల్లడైంది. పరిశ్రమల అవసరాలను ముందుగానే గుర్తించి, అందుకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలను మరింత పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.దేశీయ పరిశ్రమలకే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవకాశాలను కూడా తెలంగాణ యువత అందిపుచ్చుకునేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ

(TOMCOM) ద్వారా విదేశీ భాషల శిక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది.జర్మనీలో ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే యువత కోసం TOMCOM ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జర్మన్ భాషా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ అందిస్తోంది. మందమర్రి, కొడంగల్‌లోనూ ఉచిత జర్మన్ భాషా శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి, నర్సులు, నర్సింగ్ అభ్యర్థులకు శిక్షణ అందిస్తోంది. విదేశీ ఉద్యోగాలకు అవసరమైన భాషా నైపుణ్యంతో పాటు సర్టిఫికేషన్, సంబంధిత సంస్థలతో అనుసంధానం చేసే దిశగా TOMCOM కార్యాచరణ కొనసాగుతోంది. జర్మన్ భాషతో పాటు వివిధ దేశాల్లో ఉన్న ఉపాధి అవకాశాలకు అనుగుణంగా నైపుణ్యాలు, భాషా ప్రావీణ్యాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ యువతను గ్లోబల్ వర్క్‌ఫోర్స్‌గా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణలో మార్పులు తీసుకురావడం, కొత్త టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం, అప్రెంటిస్‌షిప్ ద్వారా ప్రాక్టికల్ అనుభవాన్ని కల్పించడం, విదేశీ భాషలపై అవగాహన పెంచడం వంటి చర్యలను ప్రభుత్వం సమగ్రంగా అమలు చేస్తోంది.తెలంగాణ యువతకు శిక్షణ – పరిశ్రమలకు నిపుణులైన మానవ వనరులు – యువతకు దేశీయ, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు అనే లక్ష్యంతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోంది.రాష్ట్రంలో ఐటీఐల మౌలిక వసతుల ఆధునీకరణతో పాటు రాబోయే స్కిల్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్యమున్న యువతను తయారు చేసి, వారికి మెరుగైన ఉపాధి అవకాశాలను అందించేందుకు మార్గం సుగమం కానుంది.

ఆదిలాబాద్‌లో శిశువులు, గర్భిణుల మరణాలపై అధ్యయన కమిటీ

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబరు 25:

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీలో శిశువులు, గర్భిణుల మరణాలు, వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా, ఉట్నూర్ ఏజెన్సీలో కమిటీ పర్యటించి క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని ఆమె ఆదేశించారు.నవజాత శిశువులు, గర్భిణుల మరణాలకు దారితీస్తున్న కారణాలు, వైద్య సేవల లభ్యత, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, వైద్యులు, సిబ్బంది కొరత, ఐటీడీఏ ద్వారా అందుతున్న సేవలు, లోటుపాట్లపై సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించారు. ఇటీవల ఆదిలాబాద్ రిమ్స్‌లోని స్పెషల్ నియోనాటల్ కేర్ యూనిట్ (ఎస్ఎన్‌సీయూ)లో ఏసీ పేలడంతో ఐదుగురు నవజాత శిశువులు మృతి చెందిన ఘటనపై కవిత స్పందించారు. ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన ఆమె మృతుల కుటుంబాలను పరామర్శించి, రిమ్స్‌ను సందర్శించారు.

ప్రమాదం జరిగిన ఎస్ఎన్‌సీయూను పరిశీలించారు. శిశువుల మరణాలకు కారణాలను వెలికితీయడంతో పాటు రిమ్స్‌లోని వైద్య సదుపాయాలు, వసతులపై కూడా అధ్యయనం చేయాలని నిర్ణయించారు.కమిటీ సభ్యులు: ఆర్వీఆర్ ప్రసాద్, ఇరిగిజ్జ మురళీకృష్ణ, ఎంఏ అశ్వక్, డాక్టర్ చంద్ర ప్రకాష్, డాక్టర్ సనీత్ కుమార్, పగిడాల శ్రావణి, హలీమా బేగం.ఈ కమిటీ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి శిశువులు, గర్భిణుల మరణాలతో పాటు మొత్తం వైద్య పరిస్థితులపై అధ్యయనం చేసి నివేదికను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసిన కమిటీతో పాటు ప్రభుత్వానికి సమర్పించాలని కవిత ఆదేశించారు.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు

హైదరాబాద్ వెలుతురు

సెప్టెంబర్ 25:

చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప యోధురాలని కొనియాడారు. భూస్వామ్య దోపిడీ, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన అధ్యాయంగా నిలిచిం దన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చూపిన ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకో వాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సమాజంలో మహిళా సాధికారతకు, సామాజిక చైతన్యానికి చాకలి ఐలమ్మ చేసిన కృషి విశిష్టమైనదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ

కృషి చేయాలని సూచించారు.

ఎన్నికలపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు హాస్యాస్పదం

నరేంద్ర మోడీ గారు దేశ ప్రధానిగా 2014లో బాధ్యతలు స్వీకరించారని అప్పటి ఐదేళ్ల పరిపాలనపై దేశ ప్రజలలో వ్యతిరేకత ఉన్నప్పటికీ 2019లో మళ్లీ మోడీ గారు గెలవడం ఒక విచిత్రం అయితే 2024లో మరోసారి గెలిచి ప్రధాని కావటం నమ్మలేని అంశమని దేశ ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ మోడీ గారు ఏ రకంగా గెలుస్తున్నారు అని లోక్సభ ప్రతిపక్ష నేత కాంగ్రెస్ పార్టీ యువరాజు రాహుల్ గాంధీ ప్రశ్నించారు.

అంతేకాకుండా ప్రధాని మోడీ గారు బిజెపి కేంద్ర ఎన్నికల సంఘంతో కుమ్మక్కై ఈ విజయాలు సాధిస్తున్నారని ఆయన ఆరోపించారు. గడచిన 22 సంవత్సరాలుగా పార్లమెంట్ సభ్యుడిగా దేశ రాజకీయాలు చూస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా వివరించిన రాహుల్ గాంధీ గారికి కనీస రాజకీయ జ్ఞానం లేకపోవడం సిగ్గుచేటు. ప్రజా వ్యతిరేకత ఉంది బిజెపి ప్రభుత్వం పడిపోతుంది అని రాహుల్ గాంధీ గారు ఊహించుకున్నంత మాత్రాన ప్రజలు అదే రకంగా ఆలోచిస్తారు అనుకోవటం ఆయన అజ్ఞానం. స్వతంత్ర భారతదేశంలో అటు కేంద్రంలో గాని ఇటు రాష్ట్రంలో గాని ఒకే పార్టీ ఎన్నికల తర్వాత ఎన్నికలు గెలిచిన సందర్భాలు లేవా అని రవికిరణ్ రాహుల్ గాంధీని ప్రశ్నించారు.

1947 నుంచి 1977 వరకు 30 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ దేశంలో వరుసుగా ఓటమి లేకుండా ఎన్నికలు గెలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దేశ ప్రధాని ఏ రకంగా అవ్వగలిగారు. మీ నానమ్మ ముత్తాత ఎన్నికల సంఘంతో కొమ్మక్కై ఓట్ల చోరీ చేసి ప్రధానమంత్రులు అయ్యారా అని రవికిరణ్ నిలదీశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1983లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ పార్టీ ఏ కదా ఏక చక్రాధిపత్యం వహిస్తూ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇది కూడా మీరు ఓటు చోరీ చేసి ఏర్పాటు చేశారా..?? కర్ణాటక రాష్ట్రంలో 1983లో జనతా పార్టీ రామకృష్ణ హెగ్డే గారు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకముందు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి ముఖ్యమంత్రిని చేసుకుంది మరి ఇది కూడా మీరు కేంద్రీ ఎన్నికల సంఘాన్ని మభ్యపెట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారా..??

పురుగునున్న ఒరిస్సా రాష్ట్రంలో నవీన్ పట్నాయక్ గారి ప్రభుత్వం సుమారు 25 సంవత్సరాలు పాటు ఏకధాటిగా ప్రజలు ఎన్నుకున్నారు, నితీష్ కుమార్ గారు బీహార్ రాష్ట్రంలో 25 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, జ్యోతి బస్సు గారు పర్శవ బెంగాల్ ముఖ్యమంత్రిగా 25 సంవత్సరాలు ఏకధాటిగా పరిపాలించారు, త్రిపుర రాష్ట్రంలో మాణిక్ సర్కార్ ప్రభుత్వం కూడా 25 సంవత్సరాలు పరిపాలించింది, సిక్కిం రాష్ట్రంలో పవన్ గారి ప్రభుత్వం 30 సంవత్సరాలు పరిపాలించింది, తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ గారి ప్రభుత్వం వరుసగా పది సంవత్సరాలు పరిపాలించింది, ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ గారు వరుసగా పది సంవత్సరాలు పరిపాలించారు, కేరళలో కమ్యూనిస్టు ప్రభుత్వం విజయం గారు వరుసుగా 10 సంవత్సరాలు పరిపాలించారు ఇవన్నీ ఏరకంగా సాధ్యపడిందో రాహుల్ గాంధీ గారికి అర్థం కాకపోవటం ఆయన రాజకీయ అపరిపక్వతకి నిదర్శనం.

రాహుల్ గాంధీ గారు గడిచిన కొన్ని సంవత్సరాలుగా దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలపై బురద జల్లుతూ తన చేతకాని తనాన్ని నాయకత్వ లేమిని కప్పిపుచ్చుకుంటూ నేను ఒక్కడినే తెలివిగలవాడిని మిగతా వాళ్ళందరూ పిచ్చోళ్ళు అన్న భ్రమలు బతికిస్తున్నారు. ప్రజలకి మంచి పాలన అందించగలిగితే ప్రజలు ఆ పార్టీని ఆ నాయకుడిని పదేపదే ఎన్నుకుంటారు ఈ మౌలిక సూత్రం రాహుల్ గాంధీ గారికి తెలీకపోవడం సిగ్గుచేటు. బంగ్లాదేశ్ యుద్ధం గెలిచినప్పటికీ మా నానమ్మ ఇందిరాగాంధీ 1977లో ఎన్నికలు ఓడిపోయింది అని చెబుతున్న రాహుల్ గాంధీ అసలు వాస్తవాన్ని ప్రజలకి చెప్పటం లేదు. బంగ్లాదేశ్ తో యుద్ధం కారణంగా దేశంలో ఆరోజు పెరిగిపోయిన ద్రవయోల్బణం, విధించిన అదనపు సుంకాలు, ఎమర్జెన్సీని విధించి లక్షలాది ప్రజల్ని జైల్లో నెట్టి కోట్లాది మందిని బాధించిన చీకటి చరిత్ర కారణంగా ఓడిపోయారు అన్న విషయాన్ని దాచిపెడుతున్నారు రాహుల్ గాంధీ గారు.

రాహుల్ గాంధీ గారు ప్రధాని కావాలన్నా ఆరాటం చాలా ఎక్కువగా ఉంది అది సహజం ఎందుకంటే చిన్నప్పుడు నుంచి ఆ రకంగా వాళ్ళ కుటుంబ సభ్యులు ఆయనకు చెప్పి పెంచి ఉంటారు. మీరు ప్రధానిగా అవ్వాలి అంటే దేశ ప్రజలని మీ ఆలోచనల ద్వారా మీ చర్యల ద్వారా మీ ఉపన్యాసాల ద్వారా ఆకట్టుకోవాలి అంతేగాని వ్యవస్థలపై బురద జల్లి యువతను రెచ్చగొట్టి మన సరిహద్దు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్ లో ఏ రకంగా ప్రజాస్వామ్యతంగా ఎన్నుకున్న ప్రభుత్వాలని నేలకూల్చి దొడ్డి దారిన కొంతమంది ప్రధానులు అయ్యారో ఆ రకంగా అవ్వాలన్న మీ ఆశ ఎన్నటికీ తీరదు.. ఖబడ్దార్...!!!

-- పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఆంధ్రప్రదేశ్

వికసిత భారత్ దార్శనికతను ముందుకు నడిపిస్తున్న ఆవిష్కరణల వృద్ధి - శ్రీ ప్రహ్లాద్ జోషి

- ఆవిష్కరణ మానవీయ అవసరం నుంచి ప్రారంభమై ఆచరణాత్మక పరిష్కారానికి దారితీసినప్పుడు అది సేవగా మారుతుంది - శ్రీ ప్రహ్లాద్ జోషి
- బెంగళూరులోని ఐఐఎస్సీలో సేవా ఆధారిత ఆవిష్కరణ పోటీని (సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్) ప్రారంభించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి నాడు పోస్టు చేయడమైనది

వెలుతురు పిఐబీ హైదరాబాద్ 25 సెప్టెంబర్ 2026:

కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి శుక్రవారం రోజున బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ) లో దక్షిణ ప్రాంత సేవా ఆధారిత ఆవిష్కరణ పోటీ (సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ – ఎస్ఎఫ్ఐసీ) ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలోని నిజమైన సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మకమైన, సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనడానికి యువత సేవా భావాన్ని ఆవిష్కరణలతో జోడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది వికసిత భారత్ 2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో యువత భాగస్వామ్యానికి, సహకారానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవా ఫస్ట్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ వెబ్సైట్ నూ, రిజిస్ట్రేషన్ పోర్టల్ నూ కూడా మంత్రి ఆవిష్కరించారు.భావి మార్గదర్శకత్వం, పరిష్కారాల స్వీకరణ, విస్తరణకు మద్దతు ఇచ్చేలా ఎస్ఎఫ్ఐసీ వెబ్సైట్ ద్వారా ఒక జాతీయ భాండాగారాన్ని ప్రారంభించాలని ఆయన ప్రతిపాదించారు.మంత్రి మాట్లాడుతూ, "సేవ అనేది మాటల్లో కాకుండా చేతల్లో కనిపించాలి" అని అన్నారు. ఒక సమస్యను అర్థం చేసుకుని, దానికి అందరికీ ఉపయోగపడే విధంగా ఒక వినూత్నమైన పరిష్కారాన్ని కనుగొనడమే సేవ ముఖ్యమైన రూపమని ఆయన స్పష్టం చేశారు. భారత్ కు జనాభా పరంగా ఉన్న సానుకూల అవకాశాలను ప్రస్తావిస్తూ, దేశ జనాభాలో దాదాపు 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారేనని శ్రీ జోషి తెలిపారు. ఉత్సుకతతో, ఆత్మవిశ్వాసంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని సులభంగా వినియోగించగల యువతరం భారత్‌లో ఉందని ఆయన అన్నారు. యువతలోని ఆ ఉత్సాహాన్ని ప్రయోజనకరమైన కార్యాచరణగా మలచుకునేందుకు వారికి తగిన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన పేర్కొన్నారు.జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 ప్రాముఖ్యతను, పాత్రను ప్రస్తావిస్తూ, విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, అనుభవపూర్వక అభ్యాసం, సమస్యల పరిష్కార విధానాలను ఎన్ఈపీ విద్యకు ప్రధాన సూత్రాలుగా మార్చిందని శ్రీ ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. భావి మార్గదర్శకత్వం, పరిష్కారాల స్వీకరణ, విస్తరణకు మద్దతు ఇచ్చేలా ఎస్ఎఫ్ఐసీ వెబ్సైట్ ద్వారా ఒక జాతీయ భాండాగారాన్ని ప్రారంభించాలని ఆయన ప్రతిపాదించారు.ఈ ఆలోచన వల్ల విద్యార్థులు చిన్న వయస్సు నుంచే కొత్త విషయాలను పరిశోధించడానికి, సృష్టించడానికి, ఆవిష్కరించడానికి అనేక అవకాశాలు లభిస్తున్నాయని ఆయన వివరించారు. 10,000 పైగా అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు, దాదాపు 17,300 ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిళ్లు, స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ వంటి కార్యక్రమాల ద్వారా ఒక బలమైన ఆవిష్కరణల వ్యవస్థను నిర్మించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా ఆయన ప్రస్తావించారు.'సేవ' స్ఫూర్తితో చేసే ఆవిష్కరణలు 'వికసిత భారత్ – 2047 స్వప్నాన్ని సాకారం చేయడంలో అర్థవంతమైన సహకారాన్ని అందిస్తాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ ఛాలెంజ్ ద్వారా వెలుగులోకి వచ్చే యువ ఆవిష్కర్తలతో కలిసి పనిచేయాలని ఆయన అంకుర పరిశ్రమలకు, పరిశ్రమల భాగస్వాములకు పిలుపునిచ్చారు. భావి మార్గదర్శకత్వం, పరిష్కారాల స్వీకరణ, విస్తరణకు మద్దతు ఇచ్చేలా ఎస్ఎఫ్ఐసీ వెబ్సైట్ ద్వారా ఒక జాతీయ భాండాగారాన్ని ప్రారంభించాలని ఆయన ప్రతిపాదించారు.

ఈ కార్యక్రమంలో భాగస్వాములైన ఐఐఎస్సీ బెంగళూరు, ఇతర విద్యాసంస్థలు, అధ్యాపకులు, అంకుర పరిశ్రమలు, ఇతర వాటాదారులందరినీ ఆయన అభినందించారు. డిసెంబర్ 2026లో న్యూఢిల్లీలో జరిగే జాతీయ ఫినాలేలో దేశం నలుమూలల నుంచి అత్యుత్తమ పరిష్కారాలు వస్తాయని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

హ్యామ్ రహదారుల నిర్మాణానికి ముహూర్తం ఫిక్స్

హనుమకొండ వెలుతురు సెప్టెంబర్ 25:

గ్రామీణ తెలంగాణకు మెరుగైన, నాణ్యమైన రహదారి సౌకర్యాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. హ్యామ్ (HAM) విధానంలో చేపడుతున్న గ్రామీణ రహదారుల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాలకు శాశ్వత మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు.హనుమకొండ కలెక్టరేట్‌లో శుక్రవారం ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రి సీతక్క అధికారులతో సమీక్షించారు. హ్యామ్ రహదారుల నిర్మాణానికి సంబంధించి అధికారులతో పాటు కాంట్రాక్టర్లతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు.

అక్టోబర్ 25న పనులు ప్రారంభించాలి

హ్యామ్ రహదారుల నిర్మాణానికి సంబంధించిన అగ్రిమెంట్లు ఇప్పటికే పూర్తయ్యాయని, పనుల ప్రారంభానికి అవసరమైన సాంకేతిక ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి తెలిపారు. నిర్మాణ పనులకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో, కాంట్రాక్టర్లతో చర్చించి పరిష్కరించినట్లు చెప్పారు. అక్టోబర్ 25న అన్ని ప్యాకేజీల్లో హ్యామ్ రహదారుల పనులు ప్రారంభించాల్సిందేనని కాంట్రాక్టర్లకు స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు మంత్రి వెల్లడించారు. CE నుంచి EE స్థాయి వరకు అధికారుల పరిధిలోని హ్యామ్ రహదారుల పనులపై సమీక్షించి, పనులు వేగంగా ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

18,472 కి.మీ మేర గ్రామీణ రహదారుల అభివృద్ధి

హ్యామ్ విధానంలో రాష్ట్రవ్యాప్తంగా మూడు విడతల్లో మొత్తం 18,472 కి.మీ మేర గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. తొలి విడతలో 7,448 కి.మీ మేర రహదారులను అభివృద్ధి చేయనున్నామని, ఇందుకోసం ₹6 వేల కోట్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. తొలి విడతలో సుమారు 3 వేల గ్రామ పంచాయతీల పరిధిలో 2,145 రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మొత్తం పనులను 17 సర్కిళ్లు, 17 ప్యాకేజీలుగా విభజించినట్లు మంత్రి వెల్లడించారు.

15 ఏళ్ల పాటు నాణ్యతకు బాధ్యత

హ్యామ్ విధానంలో రహదారుల నిర్మాణంతో పాటు వాటి నిర్వహణకు కూడా ప్రాధాన్యత ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం చెల్లింపులు ప్రస్తుత దశలో, మిగిలిన 60 శాతం నిధులను వచ్చే 15 ఏళ్లలో చెల్లించే విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో రహదారుల నిర్వహణకు దీర్ఘకాలిక బాధ్యత ఉంటుందని, 15 ఏళ్ల కాలంలో రహదారులు నాణ్యతతో నిర్వహించబడేలా వ్యవస్థ ఉంటుందని తెలిపారు. రహదారుల నాణ్యతకు కాంట్రాక్టర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 445 రహదారులు

ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 445 హ్యామ్ రహదారులను, 1,366 కి.మీ మేర అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకోసం సుమారు ₹1,130 కోట్ల వరకు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో 90 శాతం మేర ఇప్పటికే ఉన్న రహదారులను అభివృద్ధి చేయడంతో పాటు, 10 శాతం మేర కొత్త రహదారులను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రతి ఆవాసం నుంచి గ్రామపంచాయతీకి, అక్కడి నుంచి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి, రాష్ట్ర రాజధానికి మెరుగైన రహదారి సౌకర్యం ఉండాలన్న ముఖ్యమంత్రి ఆలోచనకు అనుగుణంగా హ్యామ్ విధానంలో రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

ఎల్‌నినో నేపథ్యంలో నీటి భద్రతకు ప్రాధాన్యం

ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అసెంబ్లీలో ప్రత్యేకంగా చర్చించి తీర్మానం చేసినట్లు మంత్రి తెలిపారు. దానికి అనుగుణంగా ప్రతి గ్రామంలో ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. రిజర్వాయర్లలో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ జాగ్రత్తగా వినియోగిస్తున్నామని, ప్రస్తుతం రాష్ట్రంలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ప్రతి జలాశయంలో నీటి మట్టాలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ పరిధిలోని సమస్యాత్మక 86 జనావాసాల్లో తాగునీటి సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. ఆదివాసీ, గిరిజన ఆవాసాల్లో తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవ రాజన్ నేతృత్వంలో ప్రత్యేక కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి పంట కుంట

ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే లక్ష్యంతో నాలుగు నెలల క్రితమే జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మంత్రి

తెలిపారు. "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత.. ప్రతి పొలానికి పంట కుంట.. ప్రతి ఊరికి ఊటకుంట" అనే లక్ష్యంతో నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఉపాధి కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పనులు కల్పిస్తున్నామని, ఇప్పటికే ₹2 వేల కోట్లకు పైగా వేతనాలను ఉపాధి కూలీలకు చెల్లించినట్లు తెలిపారు. అక్టోబర్ 2న గ్రామసభల ద్వారా వచ్చే ఏడాదికి సంబంధించిన గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రజలతో చర్చించి ఆమోదించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఉపాధి హామీ ద్వారా కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామాలకు శాశ్వత ఆస్తులను సృష్టించడమే లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యం

మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. మహిళలు వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని, ఇప్పటివరకు ₹67 వేల కోట్ల బ్యాంకు రుణాలు అందించినట్లు చెప్పారు. దీంతో సుమారు 6 లక్షల వరకు కుటీర, చిన్న తరహా వ్యాపారాలను మహిళలు ఏర్పాటు చేసుకోగలిగారని తెలిపారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఇందిరమ్మ ఇళ్లను సైతం మహిళల పేరుపైనే మంజూరు చేస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. ఆడబిడ్డ ఇంటికి యజమాని అయినందున వారి గౌరవం పెరుగుతోందని వెల్లడించారు. ఇండ్లలో నుంచి మహిళలను వెళ్ళగొట్టే సంస్కృతి పోయిందని తెలిపారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల స్పెషల్ సీఎస్ దాన కిషోర్, కమిషనర్ దివ్య దేవరాజన్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ కలెక్టర్ సత్య శారద స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి , అడిషనల్ కమిషనర్ రవీందర్, మిషన్ భగీరథ ENC కృపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ENC జగదీశ్వర్, అడిషనల్ కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

దేశం అంత్యోదయం వైపు పయనిస్తోంది..

- **పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ సాధనకు కృషి చేయాలి: కుమార్ యాదవ్**

కూకట్ పల్లి, వెలుతురు సెప్టెంబర్ 25 :

పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతం ద్వారా భారతదేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తుందని బీజేవైఎం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి స్వాతంత్ర్య ఫలాలు అందించడమే అంత్యోదయ లక్ష్యమని పేర్కొన్నారు. శంషుగూడ జయనగర్‌లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు తప్ప రఘు ఆధ్వర్యంలో శుక్రవారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి హాజరైన కుమార్ యాదవ్, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గొప్ప దేశభక్తుడిగా, రాజకీయ నాయకుడిగా దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాద సిద్ధాంతం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకున్నదని అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆకాంక్షించిన అంత్యోదయం అంటే సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరడమేనని కుమార్ యాదవ్ పేర్కొన్నారు. దేశంలో ప్రతి పౌరుడి సంక్షేమం, సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు, సేవలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేశవరావు, రామరాజు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు రామ్‌రెడ్డి, ఆంజనేయులు, నరసింహాచారి, జయప్రకాష్, నరసింహ, లడ్డు, రమేష్‌తో పాటు మహిళా నాయకులు స్వప్న, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రుల చివరి రోజు
అన్నదానంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత..

కూకట్ పల్లి సెప్టెంబర్ 25

వెలుతురు:

గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా గణేష్ నేత పాల్గొని, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు. హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల చివరి రోజు జిల్లా గణేష్ నేత వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా భక్తుల పూజలందుకున్న పార్వతీ పుత్రుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తిగా సహకరించాలని మండపాల నిర్వాహకులకు సూచించారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండపం కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో రూ.7,00,116కు బొజ్జ గణపయ్య మహా లడ్డు

- **వేలం పాటలో లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు..**

కూకట్ పల్లి సెప్టెంబర్ 25 వెలుతురు:

కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ బొజ్జ గణపయ్య మహా లడ్డు ప్రసాదం 2026 సంవత్సరానికి రికార్డు స్థాయి ధరకు వేలం పాటలో దక్కింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు రూ.7,00,116లకు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న బొజ్జ గణపయ్య మహా లడ్డు ప్రసాదం వేలంలో గత రికార్డులను అధిగమించి రూ.7,00,116 ధర పలకడం విశేషంగా నిలిచింది. లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ అవకాశాన్ని స్వామివారి ఆశీస్సులుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ కూకట్‌పల్లి వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో గత 51 సంవత్సరాలుగా వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు నాయినేని సూర్యప్రకాష్‌రావు, అద్వాని సూర్యారావు, చౌదరి సూర్యారావు, జలంధర్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. అర్ధ శతాబ్దానికి పైగా భక్తి, సంప్రదాయం, సేవాభావంతో వినాయక చవితి వేడుకలను నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కల్పిస్తున్న నిర్వాహకుల సేవలు అభినందనీయమన్నారు. గణనాథుని సేవలో భాగంగా మహా లడ్డు ప్రసాదాన్ని వేలం ద్వారా దక్కించుకోవడం

తనకు ఎంతో ఆనందంగా ఉందని, ఈ ఏడాది బొజ్జ గణపయ్య లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. స్వామివారి కృపకు పాత్రుడిగా పవిత్ర లడ్డు ప్రసాదాన్ని దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, శ్రీ బొజ్జ గణపయ్య ఆశీస్సులు కూకట్‌పల్లి ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. లడ్డు ప్రసాదం ద్వారా భక్తి, సేవ, సౌభ్రాతృత్వం మరింత పెంపొందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక భక్త బృందం నిర్వాహకులు, సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని సేవలో మహా అన్నదానం..

- **రంగధాముని చెరువు వద్ద భక్తులకు స్వయంగా అన్నం వడ్డించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

కూకట్ పల్లి సెప్టెంబర్ 25

వెలుతురు:

గణేష్ నిమజ్జన మహోత్సవం సందర్భంగా రంగధాముని చెరువు భక్తజన సందోహంతో కళకళలాడింది. నిమజ్జనానికి తరలివచ్చిన గణనాథులకు స్వాగతం పలుకుతూ, భక్తులకు సేవ చేయాలనే సంకల్పంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వీఎన్ఆర్ ట్రస్ట్ సౌజన్యంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదానం ప్రారంభానికి ముందు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ

సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై గణపయ్య ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు స్వయంగా అన్నం వడ్డిస్తూ వడ్డేపల్లి రాజేశ్వరరావు సేవాభావాన్ని చాటుకున్నారు. నిమజ్జనానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ "అన్ని దానాల లోకెల్లా అన్నదానం మిన్న.. అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని అన్నారు. భగవంతుడిని దర్శించుకోవడంతో పాటు ఆయన భక్తులకు సేవ చేయడం కూడా దైవసేవతో సమానమని పేర్కొన్నారు. గణనాథుని నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా విఘ్నేశ్వరుడికి సేవ చేసుకునే భాగ్యం కలిగిందని తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై గణపయ్య కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వీఎన్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చేతుల మీదుగా తులిప్స్ హాస్పిటల్ ప్రారంభం

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి సెప్టెంబర్ 25:

శుక్రవారం 127 – రంగారెడ్డి నగర డివిజన్ రంగారెడ్డి నగర్ ప్రధాన రహదారిలో డాక్టర్ అర్పితా సంజయ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన తులిప్స్ హాస్పిటల్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అధునాతన పరిజ్ఞానంతో పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందజేస్తూ తులిప్స్ హాస్పిటల్ దినదినాభివృద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, సీనియర్ నాయకులు కాప సుబ్బారెడ్డి, యాదిరెడ్డి, క్రాంతి యాదవ్, కార్తీక్ గౌడ్, బాలు

నేత, ఎస్.కె. షకీల్, టింకు గౌడ్, గంజి ఉదయ్, సోను, మేరీ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీలుగా సోల్మన్ రాజు, కోడమగుండ్ల అమృతయ్య

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి సెప్టెంబర్ 25:

మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీలుగా సోల్మన్ రాజు, కోడమగుండ్ల అమృతయ్య లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.అ నంతరం హన్మంతన్న సోల్మన్ రాజు , కోడమగుండ్ల అమృతయ్య ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా నియమితులైన జనరల్ సెక్రటరీలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

బీజేవైఎం శంకర్‌పల్లి
మండల అధ్యక్షుడిగా కందూరి హరికృష్ణ గౌడ్

శంకర్‌పల్లి, వెలుతురు సెప్టెంబర్ 25 :

భారతీయ జనతా యువమోర్చా శంకర్‌పల్లి మండల అధ్యక్షుడిగా కందూరి హరికృష్ణ గౌడ్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం ఆయనకు మండల అధ్యక్ష బాధ్యతలను అప్పగించింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హరికృష్ణ గౌడ్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞత లు తెలిపారు. మండలంలో బీజేవైఎంను మరింత బలోపే తం చేస్తూ, యువతను పెద్ద ఎత్తున పార్టీతో అనుసంధానం చేసేందుకు కృషి చేస్తానన్నారు. యువత సమస్యలపై స్పందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల అధ్యక్షురాలు లీలావతి బయ్యానంద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాసగల రాములు గౌడ్, ప్రభాకర్

రెడ్డి,పరమేశ్వర్ రెడ్డితో పాటు పార్టీ నాయకులు, బిజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నా రు. నూతనంగా నియమితులైన కందూరి హరికృష్ణ గౌడ్‌కు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

సదరు దినపత్రికలో టీఎన్‌జీవో సంఘంపై వచ్చిన అసత్య కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

- **వాస్తవాలు తెలుసుకోకుండా ఉద్యోగుల సంఘ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కథనాలు రాయడం సరికాదు**
- **టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు బి. రవి ప్రకాష్**

మేడ్చల్ వెలుతురు సెప్టెంబర్ 25:

దినపత్రికలో తెలంగాణ నాన్–గెజిటెడ్ అధికారుల సంఘం (TNGOs), మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా శాఖపై ప్రచురితమైన అసత్య, వాస్తవాలకు విరుద్ధమైన వార్తా కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్–గెజిటెడ్ అధికారుల సంఘం మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు శ్రీ బి. రవి ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాస్తవాలను పూర్తిగా తెలుసుకోకుండా, ఒక ఉద్యోగికి సంబంధించిన అంశాన్ని మొత్తం ఉద్యోగుల సంఘానికి ఆపాదిస్తూ వార్తలు ప్రచురించడం బాధ్యతాయుతమైన కాదని అన్నారు. సంబంధిత అంశంపై పూర్తి వాస్తవాలు తెలుసుకుని, సంఘం ప్రతినిధుల వివరణ తీసుకున్న అనంతరం వార్తను ప్రచురించి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేదని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖలోని అధికారాన్ని అడ్డుపెట్టుకుని, ఎటువంటి వాస్తవ ఆధారాలు లేకుండా ఉద్యోగులపై ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపు

తున్న జిల్లా వైద్యాధికారి వ్యవహారశైలి వల్లే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతు న్నాయ ని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు ఉద్యోగులను భయపెట్టే లేదా ఒత్తిడికి గురిచేసే ధోరణిలో వ్యవహరించకుం డా, నిబంధనల ప్రకారం, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ నాన్–గెజిటెడ్ అధికారుల సంఘం ఎప్పుడూ అధికారులను బెదిరించడం, ఒత్తిడి చేయడం లేదా వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం వంటి విధానాలను అనుసరించదని, ఉద్యోగుల సమస్యలపై సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించి, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడమే సంఘం అనుసరించే ప్రజాస్వామ్య పద్ధతి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో తెలంగాణ నాన్–గెజిటెడ్ అధికారుల సంఘానికి ప్రత్యేక మైన పాత్ర ఉందని రవి ప్రకాష్ గుర్తుచేశారు. 1969 జై తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యోగుల హక్కులు, స్థానికుల హక్కులు, నిబంధనల అమలు కోసం సంఘం నిరంతరం తన గళాన్ని వినిపించిందని, జీఓ 610 అమలు విషయంలోనూ ఉద్యోగుల హక్కు ల కోసం పోరాడిందని తెలిపారు. ప్రత్యేక తెలం గాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ ఉద్యమంలో 2011 సకల జనుల సమ్మె సందర్భంగా ఉద్యోగ సంఘాలు కీలక పాత్ర పోషించాయని, 42 రోజులపాటు సాగిన ఆ సమ్మె తెలంగాణ ఉద్యమ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలిచిందని పేర్కొన్నారు. లక్షలాది ప్రభుత్వ ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహిస్తూ, దశాబ్దాలుగా ఉద్యోగుల సమస్యలు, హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసేలా వాస్తవ నిర్ధారణ లేకుండా వార్తలు ప్రచురించడం బాధాకరమని అన్నారు. "టీఎన్ జీవో సంఘం ఎవరికీ వ్యతిరేకం కాదు.. కానీ ఉద్యోగులకు అన్యాయం జరిగితే ప్రశ్నించ కుండా ఉండదు. ఉద్యోగుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టబద్ధమైన ప్రజా స్వామ్య పద్ధతుల్లో పరిష్కరించుకోవడమే మా విధానం" అని రవి ప్రకాష్ స్పష్టం చేశారు. మీడియా సంస్థలు ఒక సంఘంపై కథనం ప్రచురించే ముందు ఆ సంఘం చరిత్ర, వాస్తవాలు, సంబం ధిత వ్యక్తుల వివరణ తెలుసుకోవాలని ఆయన సూచించారు. దినపత్రికలో ప్రచురితమైన అస త్య కథనాన్ని తక్షణమే పరిశీలించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రంగ కవిత గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బొంగు రఘు గౌడ్, బక్క యాదయ్య గౌడ్

రాజాపేట వెలుతురు సెప్టెంబర్ 25:

యాదాద్రి జిల్లా జర్నలిస్ట్, మహిళా నాయకురాలు రంగ కవిత గారి తండ్రి రంగ స్వామి గౌడ్ గారు మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు బొంగు రఘు గౌడ్, వెలుతురు దినపత్రిక చీఫ్ ఎడిటర్ బక్క యాదయ్య గౌడ్ ఈ సందర్భంగా రంగ స్వామి గౌడ్ గారి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

విబిజిరామ్ జి పథక పనులు గుర్తింపు పై అవగాహన సదస్సు

నూతనకల్ సెప్టెంబర్ 25(వెలుతురు)

మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విబిజి రామ్ జి స్కీం కింద 2027– 28 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ బడ్జెట్ తయారు చేయాలని ఎంపీడీవో సునీత తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు.రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను పనులు గుర్తించి బడ్జెట్ ప్రణాళిక తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు, సర్పంచ్ లు, పంచాయతి సెక్రటరీలు, విబిజి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

వస్త్ర ప్రపంచంలో రారాజు నారాయణి

- **అట్టహాసంగా 12వ వార్షికోత్సవ వేడుకలు**

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 25 :
సంగారెడ్డి జిల్లా :- వస్త్ర ప్రపంచంలో రారాజుగా నారాయణఖేడ్ పట్టణంలోని నారాయణి మెగా షాపింగ్ మాల్ కొనసాగుతుందని చెప్పడంలో చెప్పడంలో అతిశయోక్తి లేదు. 12 సంవత్సరాల క్రితం ప్రారంభించిన నారాయణి మెగా షాపింగ్ మాల్ ప్రస్తుతం 13 వ వసంతంలోకి అడుగుపెట్టడం చాలా ఆనందంగా ఉందని ప్రొప్రైటర్ చిప్ప అనంతం అండ్ బ్రదర్స్ తెలిపారు. శుక్రవారం షాపింగ్ మాల్ లో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఒక సంస్థను ప్రారంభించడం దాన్ని 12 సంవత్సరాల పాటు విజయవంతంగా కొనసాగించడం గొప్ప ప్రయాణం. నాణ్యతకు ప్రాధాన్యత వినియోగదారుల సంతృప్తికి పెద్దపీట...నమ్మకమైన సేవ అందుబాటు ధరలు...ఇవే నారాయణి మెగా షాపింగ్ మాల్ విజయానికి బలమైన పునాదులని ఈ అద్భుతమైన విజయానికి కృషి చేసిన యాజమాన్యానికి, సిబ్బందికి మరియు ముఖ్యంగా ప్రతి ఒక్క వినియోగదారునికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు పుర ప్రముఖులు. 12 సంవత్సరాలుగా నారాయణి మెగా షాపింగ్ మాల్‌పై మీరు చూపించిన ప్రేమ, విశ్వాసం, ఆదరణకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.""మీ

కుటుంబంలో ఒక సభ్యుడిగా...మీ అవసరాల్లో ఒక నమ్మకమైన భాగస్వామిగా...ఇక ముందు కూడా మీ సేవలో ఉండాలని కోరుకుంటున్నామని చిప్ప అనంతం అన్నారు.మీ ఆదరణే మా బలంగా మీ నమ్మకమే మా విజయమని మీ సంతోషమే మా లక్ష్యమని,"ఇదే నమ్మకంతో మరెన్నో సంవత్సరాలు మీకు నాణ్యమైన సేవలు అందిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పుర ప్రముఖులు, పద్మశాలి కుల బాంధవులు వినియోగదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పనకబండలో ఘనంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి వేడుకలు

- **చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు, అనంతరం పండ్ల పంపిణీ.**

మోత్కూర్, సెప్టెంబర్ 25,వెలుతురు :
బీజేపీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పనకబండ గ్రామంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతాల రూపకర్తగా, సంఘ సంస్కర్తగా, ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకుడిగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ దేశానికి ఎంతో సేవ చేశారన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమం కోసం పని చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేశం, మండల ఉపాధ్య

క్షులు గుంటి సతీష్, నల్లపోగుల వెంకటేష్, మహేశ్వరం నికిత, బత్తిని మురళి, కలిమెర రామ నరసింహ, వల్లమాల మహేందర్, నారాయణ మల్లయ్య, నరసింహ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగ స్వామి గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు మానస గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 25:

మహిళా నాయకురాలు, జర్నలిస్ట్ రంగ కవిత గారి తండ్రి రంగ స్వామి గౌడ్ గారు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పచ్చిమడ్ల మానస గౌడ్ గారు రంగ కవిత గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా రంగ స్వామి గౌడ్ గారి మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ
పట్టణ అధ్యక్షుడిగా బద్దం నాగార్జున రెడ్డి

మోత్కూర్, సెప్టెంబర్ 25,వెలుతురు న్యూస్ :
మోత్కూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బద్దం నాగార్జున రెడ్డిని నియమించినట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య ఆదేశాలు, ఆమోదంతో నాగార్జున రెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా మున్సిపల్, మండల కమిటీలను పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షుడిగా తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి తనకు ఈ బాధ్యతను అప్పగించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్



రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని నాగార్జున రెడ్డి అన్నారు. మోత్కూర్ పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

కూరెళ్ళ వీర పెద్దలుకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మందుల సామెల్

మోత్కూర్, సెప్టెంబర్ 25,వెలుతురు :
మోత్కూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ కూరెళ్ళ వీర పెద్దలు ఇటీవల మరణించడంతో ఎమ్మెల్యే మందుల సామెల్ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. వీరితో పాటు నాయకులు గడ్డం సోమనర్సయ్య, పురుగుల వెంకన్న,,కూరెళ్ల ఎల్లయ్య, నాగార్జున రెడ్డి,మందుల సురేష్, గానగాని నర్సింహా, చుక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల ఉపేందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నల్లగొండ వెలుతురు సెప్టెంబర్ 25:
వెలుతురు ప్రతినిధి:- గత 15 సంవత్సరాలుగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థలు పారా లీగల్ వాలంటీర్ గా పనిచేస్తున్న వల్లాల గ్రామానికి చెందిన వైద్యుల ఉపేందర్ అనారోగ్యంతో మరణించగా అతని దశదిన కర్మ సందర్భంగా కుటుంబానికి న్యాయ సేవధికారి సంస్థ సిబ్బంది, తోటి పారా లీగల్ వాలం టీర్లు ఆర్థిక సహాయం 13000/- రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యారా

లీగల్ వాలంటరీలు, పగడాల నాగయ్య, నెల్లి కంటి రాఘవేందర్ యాదవ్, నారపాక అంజి, తుల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, జి.జయంత్ పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు వెదిరె బ్రదర్స్ రూ.20,000 విరాళం

మునుగోడు, సెప్టెంబర్ 25 (వెలుతురు):
మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు వెదిరె బ్రదర్స్ రూ.20,000 విరాళం అందజేశారు. వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘా రెడ్డి, ఉపసర్పంచ్

వెదిరె విజేందర్ రెడ్డి కలిసి రామ్‌దళం యూత్ అసోసియేషన్, యల్లమ్మ గుడి వద్ద ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలకు ఈ ఆర్థిక సహాయాన్ని పంపించారు. సహకరించిన వెదిరె బ్రదర్స్ కు యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పత్తిని దగ్గరగా నాటితే.. దిగుబడి దండిగా!

మునుగోడు,సెప్టెంబర్ 25 (వెలుతురు):
ఎకరాకు సుమారు 15 వేల పత్తి మొక్కలు ఉండేలా సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని కేవీకే కంపాసాగర్ ప్రధాన శాస్త్రవేత్త డా. అనిల్‌కుమార్ తెలిపారు. కపాస్ కాంతి కార్యక్రమంలో భాగంగా కొరటికల్ రైతువేదికలో శుక్రవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. పంట కాలం తగ్గడంతో రెండో పంటకు అవకాశం ఉంటుందన్నారు. తొలి 30 రోజులు కలుపు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎకరాకు రెండు మెట్రిక్ టన్నుల పశువుల ఎరువు వేసి, ఎరువులను విడతల వారీగా అందించాలని తెలిపారు. చీడపీడలను తొలిదశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం క్లోజర్ స్పేసింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న పత్తి పొలాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ,సర్పంచ్ అద్దంకి రామలింగయ్య,ఉప సర్పంచ్ మందుల అంజయ్య,ఏఈఓ టి.వెంకటేష్, వార్డ్ సభ్యులు యాదయ్య, దేవకమ్మ,రైతులు పాల్గొన్నారు.

వెలుతురు
ఉమ్మడి మెదక్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో
https://epaper.velthuru.com
శనివారం 26 సెప్టెంబర్ 2026

వేలంలో రూ.36 లక్షలకు వినాయకుడి లడ్డూ

- జిల్లాలోనే అత్యధిక ధరకు దక్కించుకున్న భక్తుడు
- ఖేడ్ ప్రాంతంలో సంచలనం

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 25 :

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ నియోజకవర్గం లో రాఘవాపూర్‌లోని పంచవటి క్షేత్రంలో ప్రతిష్ఠించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో రికార్డు ధర పలికింది. జిల్లాలోనే అత్యధికంగా రూ.36,00,001కు లడ్డూను కోహీర్ మండలం చింతల్‌గట్టు గ్రామానికి చెందిన అవుసలి వీరన్న దంపతులు దక్కించుకున్నారు. వీరన్న పంచగామ పీఠాధిపతి కాశీనాథ్ బాబా శిష్యుడు కావడం విశేషం. పంచవటి క్షేత్రంలో ఏర్పాటు చేసిన నాలుగు లడ్డూలలో మొదటి లడ్డూను వేలం వేయగా కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన అమర్ పాటిల్ రూ.35 లక్షలకు పోటీ పడ్డారు. అయితే అవుసలి వీరన్న దంపతులు రూ.36,00,001కు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు. నాలుగు లడ్డూల్లో ఏదైనా ఒకదాన్ని దక్కించుకోవాలనే పట్టుదలతో వేలంలో పాల్గొని మొదటి లడ్డూనే సొంతం చేసుకున్నారు. ఇదిలా ఉండగా రెండు రోజుల క్రితం పంచగామలో నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలంలో కామారెడ్డి జిల్లా మాచాపూర్ గ్రామానికి చెందిన రంగ సంగమేశ్వర్‌గౌడ్ రూ.17,00,001కు లడ్డూను దక్కించుకున్నారు. ఆయన కూడా కాశీనాథ్ బాబా శిష్యుడే కావడం మరో విశేషం.మారుమూల ప్రాంతమైన ఖేడ్ ప్రాంతంలో వినాయకుడి లడ్డూలు ఇంత భారీ ధరలకు వేలం కావడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కాశీనాథ్ బాబా శిష్యులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ భక్తి కార్యక్రమాలకు వంతు సహకారం అందిస్తున్నారు.

అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ"

- బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం....

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:

అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ" అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు.భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పార్లమెంట్ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ సమాజాభివృద్ధే ధ్యేయంగా దీన్ దయాల్ జీవితం కొనసాగిందన్నారు. భరతమాత ముద్దుబిడ్డ, దేశోద్ధారకుడయిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతావాదం' భావజాలం దేశ రాజకీయాలకు, సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకమన్నారు. 'అంత్యోదయ' సిద్ధాంతమే మన మార్గం అని, సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలనే ధ్యేయంతో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతం కోసం తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని తెలిపారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నిస్వార్థ రాజకీయాలు, అంకితభావం, దేశభక్తి నేటి తరానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.. ప్రతి బీజేపీ కార్యకర్త ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,గుజ్జ శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడి చెర్ల రాజు , గుంజేటి శివ కుమార్ , కటకం లోకేష్ , ఊగిలే సుధాకార్, ముత్యాల జగన్ రెడ్డి, జోన్ , మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్, పాదం శివరాజ్, జాడి బాల్ రెడ్డి, అవుధూర్తి శ్రీనివాస్, కుంట తిరుపతి, కార్పొరేటర్ లు బండ రమణారెడ్డి, కర్రె అనిల్ , నాంపల్లి శ్రీనివాస్ , దాసరి రమణారెడ్డి బీజేవైఎం నాయకులు గుర్రం వెంకటేష్ కోలా అశోక్ లు పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జహీరాబాద్‌లో రూ.2.58 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పట్టణంలోని ఆరు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ షెట్కార్, డా. చంద్రశేఖర్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, జహీరాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ పేర్కొన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ టౌన్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా పట్టణంలోని పలు వార్డుల్లో రూ.2.58 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 3, 6, 16, 17, 22, 33వ వార్డుల్లో ఈ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి మెరుగుపడి, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. అలాగే సీసీ డ్రైన్ల నిర్మాణంతో మురుగు నీటి పారుదల సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు, పారిశుధ్యం మెరుగుపడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను దశల వారీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ శిరీష రెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్షద్ అలీ, జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ గౌడ్, మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, ఉదయ్ శంకర్ పాటిల్, పవన్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, కండెం నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి, మాక్సూద్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కోహీర్ పట్టణ అధ్యక్షుడు ముజాఫర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, కౌన్సిలర్లు జానా భాయ్, శ్రీధర్ రెడ్డి, జమీలోద్దీన్, జఫ్ఫార్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

మాడిగిలో విషాదం.. సీనియర్ సిటిజన్ భీంషయ్య డ్రైవర్ మృతి

- కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన సర్పంచ్ హర్షద్ జామా పటేల్...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలం మాడిగి గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ భీంషయ్య డ్రైవర్ శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. భీంషయ్య డ్రైవర్ గ్రామంలో అందరితో సౌమ్యంగా, వినయంగా కలిసిమెలిసి ఉండే వ్యక్తిగా మంచి గుర్తింపు పొందారు. ఆయన మృతి కుటుంబ సభ్యులతో పాటు గ్రామ ప్రజలకు తీరని లోటుగా మారిందని పలువురు పేర్కొన్నారు. మరణవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు భీంషయ్య డ్రైవర్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన అంత్యక్రియలను శనివారం మధ్యాహ్నం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భీంషయ్య డ్రైవర్ మృతి విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాడిగి సర్పంచ్ హర్షద్ జామా పటేల్ ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీంషయ్య డ్రైవర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

ఉత్తమ విద్యార్థులకు శ్రీరామ్ గ్రూప్ చేయూత..!

- ప్రభుత్వ విద్యకు నగదు ప్రోత్సాహం

సంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 25:

పేదరికాన్ని జయించి విద్యలో ప్రతిభ కనబరిచిన జిల్లా పరిషత్తు హై స్కూల్ మల్కాపూర్, కొండాపూర్ మండలం కు చెందిన విద్యార్థిని ఎ. వర్షిత కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షల నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 10 వ తరగతి పరీక్షలో 594 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఆమెతో పాటు మరో విద్యార్థిని కె. మౌనిక కూడా 592 మార్కులు సాధించగా.. రూ.3 లక్షల ప్రోత్సాహకాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తరఫున ఈ నగదు ప్రోత్సాహకాలను గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గారు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కష్టపడి చదివి విజయం సాధించిన విద్యార్థులను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మరింత కృషి చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ క్యాషి, శ్రీరామ్ ఫైనాన్స్ ఎం డి ప్రవీణ్ ,శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఇండియా మార్కెటింగ్ మేనేజర్ వరుణ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి, హైదరా బాద్ జోనల్ మేనేజర్ నరేందర్ , సంగారెడ్డి డివిజన్ ఏజీఎం విజయ్ , బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ , స్థానిక మల్కాపూర్ పాఠశాల హెడ్మాస్ట ర్ యాదగిరి , ఉపసర్పంచ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

రాచన్న స్వామిని దర్శించుకున్న ఎంపీ షెట్కార్, డా. చంద్రశేఖర్

- బడంపేట్ ఆలయంలో ప్రత్యేక పూజలు...
- ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థనలు..

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బడంపేట్‌లోని ప్రముఖ రాచన్న స్వామి దేవస్థానాన్ని ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డా. ఏ. చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రాచన్న స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులకు ఘన సన్మానం

- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి చంద్రశేఖర్....

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బడంపేట్ శ్రీ రాచన్న స్వామి దేవాలయ ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల సన్మాన కార్యక్రమం, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ హాజరై ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులను సన్మానించి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ శ్రీ రాచన్న స్వామి దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. శ్రీ రాచన్న స్వామి ఆశీస్సులతో కోహిర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కోహిర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, సీడీసీ చైర్మన్ ముబీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆర్షద్ అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సువర్ణ-మల్లన్న పాటిల్, మాజీ మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి, మంకల్ శుభాష్ సెట్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఐసీడీఎస్ సూపర్ వైజర్ వంగాల పద్మ

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:

అలుగునూరు అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలు' దేశవ్యాప్తంగా జరుగుతున్న 'రాష్ట్రీయ పోషణ్ మాస్' వేడుకల్లో భాగంగా, అలుగునూరు-2 పరిధిలోని కాకతీయ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ వంగాల పద్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గర్భిణులు, పాలిచ్చే తల్లులు (బాలింతలు) కౌమార దశలోని బాలికల్లో నెలకొన్న పోషకాహార లోపాన్ని నివారించి, రక్తహీనతను పారద్రోలడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో పౌష్టికాహారానికి పెద్దపీట వేయాలని సూచించారు.

ఈ సందర్భంగా పలు ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వారు వివరించారు:

అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు అందించే బాలామృతంలో విటమిన్ 'A' పుష్కలంగా ఉంటుందని తెలిపారు. వీటిని రోజూ తీసుకోవడం వల్ల విటమిన్ A, C, K తో పాటు ఐరన్ శరీరానికి సమృద్ధిగా లభిస్తుందన్నారు. గుడ్లు, పాలు: చిన్నపిల్లలకు, తల్లుల కు అత్యవసరమైన ప్రోటీన్లు, కాల్షియం వీటి ద్వారా అందుతాయని, ఎముకల దృఢత్వానికి ఇవి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. రాగులు, సజ్జలు, జొన్నలు వంటి చిరుధాన్యాలను (Millets) ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరంలో సహజసిద్ధమైన రోగనిరోధక శక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్త బి. లత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలింతలు, గర్భిణులు, విద్యార్థులు, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విబిజిరామ్ జి పథక పనులు గుర్తింపు పై అవగాహన సదస్సు

నూతనకల్ సెప్టెంబర్ 25(వెలుతురు)

మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం విబిజి రామ్ జి స్కీం కింద 2027- 28 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామపంచాయతీ బడ్జెట్ తయారు చేయాలని ఎంపీడీవో సునీత తెలిపారు. ఈ సందర్భంగా కార్యాలయంలో వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు.రానున్న ఆర్థిక సంవత్సరానికి గాను పనులు గుర్తించి బడ్జెట్ ప్రణాళిక తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శ్రీరాములు, సర్పంచ్ లు, పంచాయతి సెక్రటరీలు, విబిజి రాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

- శాంతియుత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించాలి: ఎస్పీ పరితోష్ పంకజ్

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలకు సంబంధించి పోలీసులు చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. పట్టణ సమీపంలోని నారింజ ప్రాజెక్టు వద్ద నిమజ్జనానికి చేస్తున్న ఏర్పాట్లను డీఎస్పీ సైదా నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రదేశంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చేపట్టిన ఏర్పాట్లు, వాహనా ల రాకపోకలు, ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రక్రియ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు. అనంతరం సర్వజనిక్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో సమావేశమై ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు.వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. ఊరేగింపులు, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిబంధనలు పాటించాలని కోరారు. భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు అవసరమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యేలా నిర్వాహకులు, ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు, సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం

- అంత్యోదయ సిద్ధాంతంతో అట్టడుగు వర్గాల సంక్షేమానికి మార్గం చూపిన మహోన్నత మేధావి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:

సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి, సమాజంలోని ప్రతి ఒక్కరి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత మేధావి, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి సేవలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ నగరంలోని పార్లమెంట్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు సమాజంలోని ప్రతి వర్గం సమగ్ర అభివృద్ధికి దోహదపడే గొప్ప ఆలోచనా విధానాలని పేర్కొన్నారు. దేశంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలన్నదే ఆయన ఆశయమని తెలిపారు.దేశ సేవ, సమాజ సేవ పట్ల పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు చూపిన అంకితభావం, నిస్వార్థ సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మేయర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారికి ఘన నివాళులు అర్పించారు.

నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీగా అన్ని రాజకీయ పార్టీలు బీసీకి అవకాశం కల్పించాలి

- బీసీలకు కేటాయించని పార్టీలకు బీసీ పట్టబద్రులు తగిన బుద్ధి చెప్తాం.
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

త్వరలో జరగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అన్ని రాజకీయ పార్టీలు బిసి కి అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ అన్నారు.ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు కూడా జనాభాలో ఐదు శాతం లేని అగ్ర వర్ణాలకి అవకాశం కల్పిస్తూ 50% పైగా ఉన్న బీసీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీ పట్టభద్రులంతా చైతన్యం అయ్యారని ఈసారి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు కూడా బీసీ కే అవకాశం కల్పించాలని అలా కల్పించని పార్టీలకు బీసీ పట్టభద్రులంతా ఐక్యమై తగిన బుద్ధి చెప్తారని లింగం గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం నాయకులు ఈడిగా శ్రీనివాస్ సదానందం వెంకటేష్ ఇంద్రం రజక పాల్గొన్నారు.

ఆరుట్లలో రేణుక ఎల్లమ్మ గుడివద్ద గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన

- గణనాథుడి నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా సమన్వయంతో జరుపుకోవాలి
- ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 25:

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరుట్ల ఎల్లమ్మగుడి వద్దఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి చిలుకలవెంకటేష్ ఈ సందర్భంగా గ్రామపంచాయతీకార్య దర్శి చిలుకల వెంకటేష్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో ప్రశాం తంగా ఘనంగా నిర్వహించుకోవాలని అనిఅన్నారు నిమజ్జన కార్యక్రమానికి సంబంధించి గ్రామ పంచాయతీ తరఫున ఏ అవసరం ఉన్నా తనకుతెలియజేస్తే.తక్షణమే అవసరమైన సహాయ స హకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు జోగు శ్రీని వాస్ చీమర్ల క్రాంతి కుమార్ ఆనంగళ్ళ శ్రీకాంత్ మాజీ కార్యదర్శులు అనంగళ్ళ శంకర్ చీమర్ల గి రి ప్రసాద్ యూత్ నాయకులు అనంగళ్ళ నరేందర్ చీమర్ల శివలింగం అనంగళ్ళ సికిందర్ చీమర్ల ఉదయ్ కుమార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కెనాల్‌లో గల్లంతైన యువకుడి మృతదేహం వెలికితీత

- సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 25:

కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామానికి చెందిన తాండ్ర రుద్ర అనే యువకుడు మల్కాపూర్ క్రాస్ రోడ్డు వద్ద కెనాల్‌లో వినాయక విగ్రహ నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయాడు. కెనాల్‌లో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో రుద్ర నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు.యువకుడి ఆచూకీ కోసం అధికారులు, పోలీసులు, స్థానికులు, సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఎల్ఎండీ (లోయర్ మానేరు డ్యామ్) ప్రాంతంలో రుద్ర మృతదేహం లభ్యమైంది.విషయం తెలుసుకున్న కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికితీసే ప్రక్రియను మేయర్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీసులు, స్థానికులు, సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి, తదుపరి చర్యల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ప్రక్రియను వీలైనంత తొందరగా పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ మృతుడు రుద్ర కుటుంబ సభ్యులను పరామర్శించి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చుతూ ★అధైర్యపడ వద్దని, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. రుద్ర కుటుంబానికి ప్రభుత్వం, అధికారులు అందించాల్సిన సహాయ సహకారాలపై కూడా మేయర్ సంబంధిత అధికారులతో మాట్లాడారు.మేయర్ వెంట డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులు ఉన్నారు.

ఫార్మసిస్టులకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలి: డా,, పెండెం కృష్ణకుమార్

రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 25:

ప్రపంచ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కోశాధికారి డా,, పెండెం కృష్ణకుమార్ పాల్గొని ఫార్మసిస్టులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డా,, పెండెం కృష్ణకుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వైద్యులు సూచించిన మందులను ప్రజలకు సరైన విధంగా అందించడంతో పాటు, మందుల వినియోగంపై అవగాహన కల్పించడంలో ఫార్మసిస్టులు ముఖ్యమైన బాధ్యతను నిర్వహిస్తున్నారని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా, మందుల విషయంలో ప్రజలకు సరైన సూచనలు అందేలా ఫార్మసిస్టులు నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. సెలవు దినాలు తీసుకోకుండా ఫార్మసిస్టు కెమిస్టు్లు నిరంతరం సేవలందిస్తారు కావున వారికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలని తెలిపారు. ప్రపంచ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా వృత్తిలో సేవలందిస్తున్న ప్రతి ఫార్మసిస్టుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవలను గుర్తించి సన్మానించడం గర్వకారణమని డా,, పెండెం కృష్ణకుమార్ అన్నారు.

పల్లె ప్యారడైజ్‌లో రూ.3.23 లక్షలకు గణనాథుని లడ్డూ వేలం

- వేలంపాటలో లడ్డూ గెలుపొందిన బాకారం గోవర్ధన్ రెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 25(వెలుతురు):

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ పరిధిలోని పల్లె ప్యారడైజ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రి ఉత్సవ ముగింపు సందర్భంగా స్వామివారి పవిత్ర లడ్డూ ప్రసాదం వేలం పాటను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీవాసుల ఉత్సాహభరిత భాగస్వామ్యంతో జరిగిన ఈ పోటీలో కాలనీ నివాసి బాకారం గోవర్ధన్ రెడ్డి రూ.3,23,000లకు అత్యధిక పాట పాడి ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. గణనాథుని దివ్య లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సాహభరితంగా డప్పు వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించి గణనాథుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హిమాయత్ నగర్‌లో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు..

- ఉత్సాహంగా 'వెల్కమ్ స్టేజ్' కార్యక్రమం!

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:
ఈరోజు వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్‌లోని మినర్వా కాఫీ షాప్ పక్కన ప్రత్యేకంగా 'వెల్కమ్ స్టేజ్' కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ వేడుకలు స్థానిక ప్రజలను, భక్తులను ఎంతగానో ఆక ట్టుకున్నాయి. కార్యక్రమ విశేషా లు నిమజ్జనోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేదికపై కళాకారు లు ప్రదర్శించిన వివిధ నృత్యాలు, సాంస్కృతి క కార్యక్రమాలు జనాలను విశేషంగా అలరించా యి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో హిమాయత్ నగర్ ప్రాంతమంతా మార్మోగింది, భక్తిశ్రద్ధలతో పాటు పండుగ వాతావరణం ఉత్సాహభరితంగా సాగింది.

తుర్కయంజాల్ మాసబ్ చెరువు వద్ద ఘనంగా వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

- భక్తులు అధికారులకు సహకరించి నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం వెలుతురు సెప్టెంబర్ 25:
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంతుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రసిద్ధ మాసబ్ చెరువు వద్ద జరుగుతున్న వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం చెరువు వద్ద జరుగుతున్ననిమ జ్జన కార్యక్రమాల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారె డ్డి మాట్లాడుతూ గణేష్ నిమజ్జన వేడుకల కోసం కోహెడ, ఇంజాపూర్ వనస్థలిపురం హస్తినాపు రం మీర్‌పేట్.హాయత్‌నగర్ ఎల్బీనగర్

అబ్దుల్లాపూర్ మెట్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి గణనాథులు భారీ సంఖ్యలో మాసబ్ చెరువు వద్దకు తరలివస్తున్నారని తెలిపారు భక్తులకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తరఫున అన్ని మౌలిక వసతులు భారీ బందోబస్తుమ రియు ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేశామని ఆయన స్పష్టం చేశారు నిమజ్జనాని కి వచ్చే

భక్తులందరూ పోలీసు రెవెన్యూ మున్సిపల్ అధికారులకు సహకరిస్తూ వేడుకలను శాం తియుతంగా భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారుఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొ న్నారు.

బీరంగూడలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు: వైభవంగా మహా అన్నదానం

- ఆదివారం 300 మంది కళాకారులతో భారీ శోభాయాత్ర, నిమజ్జనం
- హాజరుకానున్న ప్రముఖ గాయని మధుప్రియ
- అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ వెల్లడి

అమీన్‌పూర్, వెలుతురు సెప్టెంబర్ 25:
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని బీరంగూడ డివిజన్, ఓల్డ్ విలేజ్‌లో ఎన్.ఎన్.జి (NNG) యువసేన ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి భారీ ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ మిత్రుడు, ఎన్నార్ ఇన్‌ఫ్రా అధినేత రాజశేఖర్ రెడ్డి సౌజన్యంతో ఈ అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం ప్రారంభమైన ఈ అన్నదానంలో సుమారు 6 వేల మందికి పైగా భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు, కాలనీవాసులకు నందారం నరసింహా గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివారం కన్నులపండువగా నిమజ్జనోత్సవం

ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి స్వామివారి మహా శోభాయాత్ర, నిమజ్జన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు నరసింహా గౌడ్ తెలిపారు. ఈ శోభాయాత్రలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే 300 మందికి పైగా కళాకారులతో ప్రత్యేక ప్రదర్శనలు, కోలాటాలు, అఘోరాల విన్యాసాలు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని పేర్కొన్నారు. అలాగే ప్రముఖ తెలంగాణ గాయని మధుప్రియ ఆట పాటలతో ప్రత్యేక ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్, విద్యుత్ శాఖల సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. బీరంగూడ, అమీన్‌పూర్ పరిసర ప్రాంతాల ప్రజలు, కాలనీవాసులు, యువత భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ నిమజ్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎన్ జి యువసేన సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

సింగపూర్ వార్డులో ఘనంగా గణనాథుడి నిమజ్జనం..

- రికార్డు ధరకు లడ్డూ కైవసం!
- భక్తిశ్రద్ధలతో వినాయక శోభయాత్ర..
- వేలంపాటలో లడ్డూను దక్కించుకున్న పంతుల జనార్దన్ రెడ్డి
- డప్పు వాయిద్యాల మధ్య గణేశుడి వీడ్కోలు..
- సింగపూర్ వార్డులో ముగిసిన వినాయక నవరాత్రులు.

శంకర్పల్లి, వెలుతురు సెప్టెంబర్ 25 :
శంకర్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగపూర్ వార్డులో కొలువుదీరిన హనుమాన్ మందిర్ వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలు, ఘనంగా జరిగాయి. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలందుకున్న గణనాథుడికి వార్డు ప్రజలు, భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.

రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట

నిమజ్జనానికి ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మహాప్రసాదమైన లడ్డూ వేలంపాటను నిర్వహించారు. భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఈ వేలంలో.. సింగపూర్ వార్డుకు చెందిన ప్రముఖ నాయకులు, భక్తుడు పంతుల జనార్దన్ రెడ్డి మునుపెన్నడూ లేని విధంగా భారీ ధర చెల్లించి వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని 522000లకు దక్కించుకున్నారు. స్వామివారి కృపతోనే తనకు ఈ మహాప్రసాదం దక్కిందని ఆయన ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు.

మార్మోగిన డప్పు చప్పుళ్లు.. ఘనంగా శోభయాత్ర

లడ్డూ వేలం అనంతరం వినాయకుని శోభయాత్ర అత్యంత వైభవంగా ప్రారంభమైంది. యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి డప్పు వాయిద్యాల దరువులకు అనుగుణంగా నృత్యాలు చేశారు. "గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా" అంటూ భక్తులు చేసిన జయజయధ్వానాల మధ్య శంకర్పల్లి పురవీధుల గుం డా శోభయాత్ర సాగింది.

వార్డు ప్రజలు స్వామివారికి కర్పూర నీరాజనాలు పట్టి, కొబ్బరికాయలు కొట్టి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, వార్డు ప్రముఖులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 25:
శుక్రవారం రోజున చౌటుప్పల మున్సిపాలిటీ మూడవ వార్డు లింగోజిగూడెం హనుమన్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ లడ్డు వేలంలో భాగంగా 3,10,000 రూపాయలకు పర్నే రవీందర్ రెడ్డి ధనమ్మ దంపతులు దక్కించుకున్నారు అదేవిధంగా ఫలహాలు పండ్లు పర్నే మల్లారెడ్డి మాధవి దంపతులు దక్కించుకున్నారు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:
నాంపల్లి మండల కేంద్రానికి చెందిన మిత్రుడు, జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థి, సికింద్రాబాద్ పాలిటెక్నిక్ పాలనాధికారి, నక్క శ్రీనివాస్ రచించిన కవిత సంపుటి "మట్టి... మహిళ మనిషి" అందుకోవడం జరిగింది. నాంపల్లి సాహిత్య అభిలాషులు అందరూ చదవాల్సిన పుస్తకం

TELANGANA FILM DEVELOPMENT CORPORATION
TGFDC
TELANGANA RISING
CURE-PURE-RARE
The submission deadline for the
YOUNG FILMMAKERS CHALLENGE
has been EXTENDED!
NEW DEADLINE 02 OCTOBER 2026
For more details
బతుకమ్మ
యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్
2026
Submit Here
FilmFreeway
www.filmfreeway.com/BYFC26
81258 34009 (Whatsapp Only)
Don't miss your chance
submit your entry now...!

గచ్చిబౌలి MAC హౌసింగ్ సొసైటీ డైరెక్టర్‌గా ఎన్నికైన కట్కూరి శ్రీకాంత్‌కు ఘన సన్మానం

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25:

గచ్చిబౌలి TNGOs' Mutual Aided Cooperative Housing Society (MAC Housing Society) డైరెక్టర్‌గా ఎన్నికైన శ్రీ కట్కూరి శ్రీకాంత్ గారిని ఈరోజు హైదరాబాద్ అబిడ్స్‌లోని భీమా భవన్, తిలక్ రోడ్లో వివిధ శాఖల ఉద్యోగులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో Pay & Accounts Office Unit President సంతోష్, Secretary బాల నర్సింగ్ రావు, Treasurer ఆదిత్య, Endowments Department President బాబు, శంకర్, సందీప్, State Audit Departmentకు చెందిన మహేష్, ఆనంద్, NCC Departmentకు చెందిన దర్గా, రాజేష్ తదితరులు పాల్గొని శ్రీ కట్కూరి శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపారు. అలాగే TNGOs' Union Hyderabad City Branch నాయకులు అమరేందర్, వరలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, అర్మని రాజు, విజయ్ లక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. Excise Department నుంచి మహేందర్ రావు పటేల్, PAO నుంచి అశోక్, సైదులు, సులోచన, రూప, అలాగే J.R పవర్ ,కృష్ణ, శీను, క్రాంతి కుమార్, శ్రీకాంత్, రమేష్, గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కట్కూరి

శ్రీకాంత్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి డైరెక్టర్‌గా ఎన్నుకున్న గచ్చిబౌలి TNGOs' MAC Housing Society సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిబద్ధతతో పనిచేస్తానని, సభ్యుల సమస్యలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తన ఎన్నిక సందర్భంగా వివిధ శాఖల ఉద్యోగులు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి, అందించిన అభినందనలు , ఆశీస్సులకు శ్రీ కట్కూరి శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్‌లో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ విగ్రహా విష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

- **తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ పాత్ర చారిత్రాత్మకం**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

భారత మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి కాంస్య విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో విప్రో సర్కిల్ వద్ద ఆవిష్కరించనున్న నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు పనులను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు భారతదేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి అని అన్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలకు హక్కులు, అవకాశాలను విస్తరించే దిశగా ఆయన ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. దేశ నిర్మాణంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.

మన్మోహన్ సింగ్ గారి మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం నా అదృష్టం

డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ సభ్యుడిగా ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తన ప్రజా జీవితంలో ఎంతో గర్వకారణమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆయన సహకారం, మార్గదర్శకత్వంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే అవకాశం తనకు లభించిందని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతీయ అభివృద్ధికి కేంద్ర సహకారం అందించడంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు చూపిన సానుకూల దృక్పథాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని మంత్రి పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకం

తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి పాత్ర ఎంతో కీలకమైనదని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2009లో ప్రక్రియ

ప్రారంభించేందుకు అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నుంచి, 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు జరిగిన పరిణామాల్లో డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వ పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో అప్పటి యూపీఏ ప్రభుత్వం, డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని అధికారికంగా పేర్కొంది.

హైదరాబాద్‌లో విగ్రహం ఏర్పాటు గర్వకారణం

హైదరాబాద్ గచ్చిబౌలిలోని విప్రో సర్కిల్ వద్ద డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన సేవలను స్మరించుకోవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి సేవలకు తగిన గౌరవం అందిస్తూ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం మాత్రమే కాదని, దేశ నిర్మాణంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ గారు అందించిన సేవలు, ఆయన ఆర్థిక దూరదృష్టి, ప్రజాసేవా విలువలు, నిరాడంబర నాయకత్వాన్ని భావితరాలకు గుర్తుచేసే చిరస్మరణీయ చిహ్నంగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడిన గొప్ప ఆర్థికవేత్తగా, దేశ ఆర్థిక పునాదులు వేసిన నాయకుడిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.ఆయన చూపిన ఆర్థిక దూరదృష్టి, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నేడే డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇంచార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

కృత్రిమ మేధ, డిజిటల్ సాంకేతికతతో

పర్యాటక రంగానికి కొత్త రూపు

- **హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 25:

"డిజిటల్ అజెండా – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పర్యాటక రంగానికి కొత్త రూపు" అనే ఇతివృత్తంతో ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 వేడుకలను శనివారం (సెప్టెంబర్ 26) శిల్పారామంలోని సంప్రదాయ వేదికలో నిర్వహించనున్నారు. పర్యాటక రంగంలో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధ వినియోగం, భవిష్యత్ అవకాశాలపై ఈ సందర్భంగా చర్చలు జరగనున్నాయి.

ఉదయం 11 గంటలకు కార్యక్రమం

ప్రారంభమవుతుంది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రపంచ పర్యాటక దినోత్సవం–2026 ఇతివృత్తం ప్రాధాన్యతపై ప్రజెంటేషన్ నిర్వహిస్తారు. భాషా సాంస్కృతిక శాఖ, TGTDC, పురావస్తు శాఖ, NITHM, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీలు కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నాయి.

AIతో పర్యాటక రంగ భవిష్యత్తుపై చర్చ

"AI అండ్ డిజిటల్ టెక్నాలజీ – ది ఫ్యూచర్ ఆఫ్ టూరిజం" అంశంపై తొలి ప్యానెల్ చర్చ నిర్వహించనున్నారు. అనంతరం విద్యార్థులతో ప్రశ్నోత్తర కార్యక్రమం ఉంటుంది. రెండో ప్యానెల్ చర్చలో ఎకో టూరిజం, ఫిల్మ్ టూరిజం, స్పోర్ట్స్ టూరిజం, హెరిటేజ్ టూరిజం తదితర రంగాల్లో వస్తున్న మార్పులు, అవకాశాలపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI), తెలం గాణ ప్రభుత్వ పురావస్తు శాఖ మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదరనుంది. అనంతరం ఎక్సలెన్స్ అవార్డులు, సర్టిఫికెట్ల ప్రదానం చేస్తారు.

పర్యాటక రంగంలో పలు డిజిటల్ కార్యక్రమాల ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తదితరుల సమక్షంలో తెలంగాణ పర్యాటక శాఖకు సంబంధించిన పలు కొత్త కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.

వీటిలో:

- **పునర్ రూపకల్పన చేసిన తెలంగాణ టూరిజం వెబ్‌సైట్**
- **ఆన్‌లైన్ హోమ్‌స్టే రిజిస్ట్రేషన్ విధానం**
- **కొత్త టూరిజం ట్రైలర్లు**
- **ఇంటరాక్టివ్ AR/VR ఆధారిత లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్**
- **తెలంగాణ పర్యాటక ప్రాంతాలపై కాఫీ టేబుల్ బుక్**
- **"My Telangana, My Story, My Destination" అంశంపై వీడియో/పోస్టర్**
- **ఎకో టూరిజంపై వీడియో ను ఆవిష్కరించనున్నారు.**
- **యువత భాగస్వామ్యానికి ప్రాధాన్యం**

యువ టూరిజం క్లబ్‌ల విద్యార్థులు, టూరిస్ట్ పోలీస్, తెలంగాణ దర్శిని, శిక్షణ పొందిన గైడ్స్ ,

హోమ్‌స్టే పై పలువురు తమ అనుభవాలను పంచుకోనున్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వికాసం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

నిజామాబాద్ వెలుతురు సెప్టెంబర్ 25:

వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పినట్లుగా ప్రస్తుతం అరచేతిలోనే ప్రపంచాన్ని చూసే పరిస్థితి వచ్చిందని, స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా యువతపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాయని పేర్కొన్నారు. సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకుంటూనే విద్యార్థులు పుస్తక పఠనానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.యువతకు లైబ్రరీల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యంగా కాలేజీ విద్యార్థులు లైబ్రరీ మెంబర్‌షిప్ తీసుకుని పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, బాపూజీ వాచనాలయం అధ్యక్షుడు భక్తవత్సలం, నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

S9 CONSULTING
TRUTH AND SERVICE

K. A. KUMAR
వైద్య పర్యాటక అభివృద్ధి సలహాదారు

+91 98491 94366
s9consulting@gmail.com
www.s9consulting.in

సాఫ్ట్ స్కిల్స్ శిక్షణలు | కెరియర్ మార్గదర్శనం | గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు | అమ్మకాల & మార్కెటింగ్ శిక్షణలు | కేర్, NIC & LIC బీమా సేవలు | బ్యాంకింగ్ & ఫైనాన్షియల్ కార్యక్రమాలు | రె.వ.ఆ & స్వచ్ఛంద సంస్థల సేవలు | సామాజిక సేవా కార్యక్రమాలు

తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రులు సమగ్ర భద్రతా ఆడిట్ చెక్‌లిస్ట్

సురక్షిత ఆసుపత్రులు ప్రాణాలు కాపాడుతాయి

అగ్ని భద్రత • విద్యుత్ భద్రత • నిర్మాణ భద్రత • పరికరాలు • రోగుల భద్రత • కార్యాలయ భద్రత

మాన్య ఆరోగ్యశాఖ మంత్రి **శ్రీ డి. దామోదర్ రాజనర్సింహ** గారి అధ్యక్షతన జరిగిన సమీక్షలో ఇచ్చిన భద్రతా ఆడిట్ సూచనలకు అనుగుణంగా ఈ చెక్‌లిస్ట్ సిద్ధం చేయబడింది.
– సెప్టెంబర్ 2026.

ప్రారంభ భద్రతా ఆడిట్లు 30 రోజుల్లో పూర్తి చేయండి;
విద్యుత్ మరియు అగ్ని లోపాలను 6 నెలల్లో సరిదిద్దండి;
నిర్మాణ లోపాలపై వార్షిక ఆడిట్ నిర్వహించండి.

- **అత్యవసరమ** – ప్రాణాలకు ప్రమాదం – వెంటనే చర్య తీసుకోవాలి
- **తక్షణం సరిదిద్దాలి** – వేగంగా చర్య తీసుకోవాలి
- **నియమితంగా** – ప్లాన్ ప్రకారం సరిదిద్దాలి
- **ధృవీకరించబడింది** – ఆధారాలతో నమోదు చేయాలి

1 అగ్ని & ప్రాణ భద్రత

- ☐ అగ్ని అలారంలు పనిచేస్తున్నాయా
- ☐ మాన్యువల్ కాల్ పాయింట్లు
- ☐ అగ్నిమాపక పరికరాలు – సరిపడా, సరైన రకం, పీడనం, సేవా గడువు
- ☐ హైడ్రాంట్లు, హోస్ రీల్స్, పంపులు
- ☐ అగ్ని నీటి ట్యాంకులు మరియు లైన్లు
- ☐ స్ప్రింక్లర్ వ్యవస్థ పనిచేస్తున్నదా
- ☐ ఎమర్జెన్సీ లైటింగ్
- ☐ ఇమ్మర్జెన్సీ ఎగ్జిట్ సైన్ బోర్డులు
- ☐ ఫైర్ డోర్లు పనిచేస్తున్నాయా
- ☐ ఎవాక్యుయేషన్ మార్గాలు & మెట్లు స్పష్టంగా ఉన్నాయా
- ☐ ఎమర్జెన్సీ ఎగ్జిట్లు అడ్డంకులులేకుండా ఉన్నాయా
- ☐ ఫైర్ NOC / సర్టిఫికెట్లు / తనిఖీ రికార్డులు
- ☐ ఫైర్ కంట్రోల్ రూం పనిచేస్తున్నదా
- ☐ అగ్ని మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారా
- ☐ సిబ్బంది శిక్షణ అందిస్తున్నారా
- ☐ సున్నిత విభాగాలకు ప్రత్యేక ప్రణాళిక (ICU, OT, SNCU/NICU, ఎమర్జెన్సీ, రేడియాలజీ, డయాలిసిస్ మొదలైనవి)

2 విద్యుత్ భద్రత

- ☐ విద్యుత్ ఇన్‌కమింగ్ సరఫరా & ప్యానెళ్లు సక్రమంగా
- ☐ వైరింగ్ & ఇన్సులేషన్ సురక్షితం
- ☐ MCB/ELCB/RCCB & ఎర్తింగ్ పనిచేస్తున్నాయా
- ☐ లోడ్ అంచనా, ఓవర్ లోడ్ లేదు
- ☐ సాకెట్లు & ఎక్స్‌టెన్షన్ బోర్డులు సురక్షితం
- ☐ UPS / ఇన్వర్టర్లు పనిచేస్తున్నాయా
- ☐ DG సెట్లు / జనరేటర్లు: ఫ్యూయల్, ATS, నిర్వహణ
- ☐ వైద్య పరికరాలకు వేర విద్యుత్ సరఫరా
- ☐ కీలక పరికరాలకు ఎమర్జెన్సీ పవర్
- ☐ నిర్వహణ / పరీక్ష రికార్డులు

3 నిర్మాణ భద్రత

- ☐ భవనాలు, పైకప్పులు, గోడలు, స్లాబులు పరిస్థితి
- ☐ చీలికలు, పగుళ్లు, మార్పునిపలు, తుప్పు లేదు
- ☐ నిర్మాణ స్థిరత్వ ధృవీకరణ / ఆడిట్ నివేదిక
- ☐ మెట్లు, ర్యాంపులు, రైలింగులు, బాల్కనీలు సురక్షితం
- ☐ సీలింగ్ / ఫాల్స్ సీలింగ్ సురక్షితం
- ☐ బాహ్య గోడలు స్థిరంగా
- ☐ దివ్యాంగులకు అందుబాటులో మార్గాలు
- ☐ లిఫ్ట్ షాఫ్ట్ & నిర్మాణ ధ్రువీకరణ స్థిరంగా

4 HVAC / ఆక్సిజన్ / వైద్య పరికరాలు

- ☐ ఎయిర్ కండిషనింగ్ యూనిట్లు, విద్యుత్ భద్రత, PM
- ☐ ఆక్సిజన్ జనరేషన్ / సప్లై వ్యవస్థ పనిచేస్తున్నదా
- ☐ పైప్‌లైన్లు, వాల్వులు, అలారంలు, బ్యాకప్ సిలిండర్లు
- ☐ లీకేజ్ తనిఖీలు మరియు వైద్య గ్యాస్ భద్రత
- ☐ వెంటిలేటర్లు, మానిటర్లు, సక్షన్, పంపులు
- ☐ క్రిటికల్ పరికరాలు పనిచేస్తున్నాయా
- ☐ నిర్వహణ / కాలిబ్రేషన్ రికార్డులు
- ☐ పరికరాల సర్వీస్ ట్యాగులు, రికార్డులు

5 అత్యవసర సన్నద్ధత

- ☐ ఆసుపత్రి అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక
- ☐ ఎమర్జెన్సీ కమాండ్ / బాధ్యతలు మ్యాట్రిక్స్
- ☐ ఎమర్జెన్సీ నంబర్లు స్పష్టంగా ప్రదర్శన
- ☐ ఎవాక్యుయేషన్ మార్గాలు & సమావేశ ప్రదేశాలు
- ☐ సిబ్బంది శిక్షణ
- ☐ మాక్ డ్రిల్స్ నిర్వహణ
- ☐ రోగుల రవాణా / ఎవాక్యుయేషన్ పరికరాలు
- ☐ సున్నిత విభాగాల (ICU, OT, NICU మొదలైనవి) కోసం ప్రత్యేక ప్రణాళికలు

6 వ్యర్థాలు & పర్యావరణ భద్రత

- ☐ వైద్య వ్యర్థాల వేరు చేయడం (మూలం వద్ద)
- ☐ రంగు కోడ్ చేసిన కంటైనర్లు వినియోగం
- ☐ సేకరణ, నిల్వ మరియు అనుమతితో రవాణా
- ☐ చికిత్స మరియు నిర్వహణ
- ☐ బయోమెడికల్ వ్యర్థాల అనుమతులు / అనుమతిపత్రాలు
- ☐ ఇన్సినరేటర్ ఏర్పాటు ☐ అవును ☐ కాదు
- ☐ పనిచేస్తున్నదా ☐ అవును ☐ కాదు
- ☐ ఉద్గారాల రికార్డులు / నిర్వహణ రికార్డులు
- ☐ సాధారణ ఘన వ్యర్థాల నిర్వహణ మరియు పారవేయడం
- ☐ ద్రవ వ్యర్థాలు / మురుగు నీటి శుద్ధి మరియు వెలువరింపు నియంత్రణ
- ☐ ప్రమాదకర వ్యర్థాలు / ఉరుకులు / ఫార్మాస్యూటికల్ వ్యర్థాల నిర్వహణ
- ☐ అగ్ని / విద్యుత్ ప్రమాదాల నుండి దూరంగా వ్యర్థాల నిల్వ ప్రదేశాలు

7 మరుగుదొడ్లు & పరిశుభ్రత

- ☐ పనిచేసే మరుగుదొడ్లు
- ☐ తగినంత నీటి సరఫరా
- ☐ సరైన డ్రైయినేజీ
- ☐ శుభ్రత మరియు క్రిమిసంహారకం
- ☐ తగినంత గాలి ప్రసరణ
- ☐ ప్రకాశవంతమైన లైటింగ్
- ☐ దివ్యాంగులకు అందుబాటులో మరుగుదొడ్డు
- ☐ హ్యాండ్‌వాష్ స్టేషన్స్ (సబ్బు / శానిటైజర్‌తో)
- ☐ నిర్వహణ రికార్డులు, బాధ్యత కలిగిన సిబ్బంది

8 లిఫ్టులు & నిలువు రవాణా

- ☐ చెల్లుబాటు అయ్యే తనిఖీ / నిర్వహణ ధృవీకరణ
- ☐ ఎమర్జెన్సీ అలారం / ఇంటర్‌కాం పనిచేస్తున్నాయా
- ☐ విద్యుత్ బ్యాకప్ అందుబాటులో
- ☐ డోర్ భద్రత మరియు సెన్సర్లు పనిచేస్తున్నాయా
- ☐ ఓవర్ లోడ్ రక్షణ
- ☐ రెస్క్యూ విధానం స్పష్టంగా ప్రదర్శించడం
- ☐ లిఫ్ట్ మెషిన్ రూమ్ భద్రత
- ☐ నిర్వహణ రికార్డులు
- ☐ రోగులకు అందుబాటులో లిఫ్ట్

9 POSH / కార్యాలయ భద్రత

- ☐ POSH శిక్షణ నిర్వహణ మరియు రికార్డులు
- ☐ అంతర్గత ఫిర్యాదు కమిటీ (ICC) ఏర్పాటు
- ☐ చైర్మన్ కనీసం సీనియర్ మహిళా అధికారి
- ☐ కనీసం ఇద్దరు ఉద్యోగులు
- ☐ ఒక బాహ్య సభ్యుడు
- ☐ ICC సభ్యుల పేర్లు, హోదాలు, సంప్రదింపు వివరాలు
- ☐ కార్యకాలం / నియామక ఉత్తర్వులు ప్రదర్శన
- ☐ ఫిర్యాదు ప్రక్రియ మరియు గోప్యత వివరాలు
- ☐ టోల్-ఫ్రీ / సహాయ హెల్ప్‌లైన్ నంబర్ ప్రదర్శన
- ☐ ప్రత్యేక అవగాహన / శిక్షణ
- ☐ వార్షిక నివేదిక / అనుసరణ రికార్డులు

10 పరిపాలన & సరిదిద్దే చర్యలు

- ☐ లోపాల వివరాలు, ప్రమాద స్థాయి, బాధ్యత వహించే అధికారి
- ☐ సరిదిద్దే చర్య, ఖర్చు మూలం, లక్ష్య తేదీ, పూర్తి తేదీ
- ☐ ఆధారాలు (ఫోటోలు/పత్రాలు)తో ధృవీకరణ
- ☐ మిగిలిన కీలక లోపాలపై జిల్లా స్థాయి పర్యవేక్షణ & ఎస్కలేషన్

ఆసుపత్రి ఆడిట్ సంక్షిప్త వివరాలు

ఆసుపత్రి పేరు	:
జిల్లా	:
పడకల సంఖ్య	:
ఆడిట్ తేదీ	:
ఆడిట్ బృందం	:
అగ్ని / విద్యుత్ / నిర్మాణ తనిఖీ అధికారులు	:
మొత్తం లోపాల సంఖ్య	:
తక్షణ లోపాలు	:
నియమిత లోపాలు	:
తక్షణ చర్యల వివరాలు	:
ముగింపు లక్ష్య తేదీ	:

ఆడిట్‌లో గుర్తించిన లోపం సరిదిద్ది, ధృవీకరించి, పూర్తిగా ముగించినప్పుడే ఆడిట్ పూర్తయినట్లుగా పరిగణించాలి.

S9 CONSULTING — TRUTH AND SERVICE | Contact Ashwin: +91 98491 94366 | s9consulting@gmail.com | www.s9consulting.in

ఇది తెలంగాణ ప్రభుత్వ అధికారిక చెక్‌లిస్ట్ కాదు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com